RNI No. APTEL/2008/23088
# తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18 వ వసంతంలోకి
ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :336 శుక్రవారం , ఏప్రిల్ 3, 2026, పేజీలు -20 వెల :5/-

# రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలు

## సభల్లో సిఎం రేవంత్ సందేశం విడుదల



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్రమంతటా గ్రామ సభలు జరుగుతున్నాయి. సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సందేశం అందించారు. గ్రామ సభల్లో అధికారులు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపిస్తారు. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల మూడునెలలు పూర్తయ్యింది. ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ, గత పాలకుల తప్పిదాలను సరిచేస్తూ... సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా మన ప్రభుత్వం పని చేస్తోంది. మేం పాలకులం కాదు... సేవకులం అన్న భావనతో ప్రజల ఆకాంక్షలు, అవసరాలే కేంద్ర బిందువుగా నిత్యం శ్రమిస్తున్నాం. ప్రతి నిర్ణయంలో ప్రజల మేలు, సామాజిక బాధ్యత, రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటున్నాం.ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో వరుస విజయాలతో ప్రజా పాలనకు మీా ఆమోదం, మద్ధతు ప్రకటించారు. - మిగతా2లో

# నెలాఖరుకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ ఇళ్ల' పథకం రెండో విడతకు సంబంధించి కీలక ప్రకటన వెలువడింది. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం మిాాయిపల్లి పర్యటనలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ పథకంపై స్పష్టతనిచ్చారు. ఈ నెలాఖరులోగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక పక్రియను ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు. - మిగతా2లో

## చికెన్ బంద్‌తో దిగివచ్చిన పౌల్ట్రీలు

### డిమాండ్లు అంగీకరించినట్లు ట్రేడర్స్ వెల్లడి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** చికెన్ సెంటర్ల బంద్ విజయవంతమైంది. బంద్ దెబ్బకు పౌల్ట్రీలు కంపెనీలు దిగివచ్చాయి. బర్డ్ ధరను రూ.185 నుంచి రూ.125కి తగ్గించాయి. చికెన్ సెంటర్ల నిర్వాహకులకు ఇచ్చే మార్జిన్‌ను గతంలో మాదిరిగానే కిలోకు రూ.15, ఆ పైన మార్జిన్ ఇచ్చేందుకు ముందుకు వచ్చాయి. దీనితో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చికెన్ సెంటర్ల నిర్వా హకులు బంద్‌ను విరమించుకోవాలని నిర్ణయించు కున్నట్టు ఉమ్మడి - మిగతా2లో

## చేనేత ఆర్డర్ల రద్దుతో కార్మికుల పై కక్ష



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల పొట్టకొడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. చేనేత కార్మికులకు ఇచ్చిన విద్యార్థుల యూనిఫాంల ఆర్డర్‌ను ఏకపక్షంగా రద్దు చేయడంపై కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాల్సిన వారికి మేలు చేసేందుకే కార్మికులకు అన్యాయం చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. - మిగతా2లో

## సమస్యలు తెలుసుకోవడమే గ్రామ సభల లక్ష్యం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామసభలు విజయవంతంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు రంగారెడ్డి జిల్లా మాహేశ్వరం మండలం- మిగతా2లో

## కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** రాజ్యసభలో అమరావతి బిల్లుపై చర్చ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందన్నారు. కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్ట్ పిల్లర్లు కుంగాయన్నారు. కాళేశ్వరం వల్ల ఉగయోగం లేదని నివేదికలు చెప్పాయని తెలిపారు. కాళేశ్వరం ప్రజల డబ్బుతో కట్టారా? లేక కేసీఆర్ సొంత డబ్బుతో కట్టారా అంటూ ప్రశ్నించారు. రూ.లక్ష కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి నిధులు తీసుకొని కాళేశ్వరం నిర్మించారని కేంద్ర మంత్రి తెలిపారు. - మిగతా2లో

## రాజ్యసభలో పలికింది కిషన్ రెడ్డి, పలికించింది రేవంత్ రెడ్డి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు రాజ్యసభలో ఆయన పచ్చి అబద్ధాలతో, చరిత్ర వక్రీకరణలతో తన లోపలి వికృతత్వాన్ని బయటపెట్టుకున్నారని విమర్శించారు. సభలో పలికింది కిషన్ రెడ్డే కానీ పలికించింది రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయకుండా వెన్నుచూపి పారిపోయిన వ్యక్తి కిషన్ రెడ్డి అని ఆరోపించారు. నేడు పార్లమెంట్ సాక్షిగా మరోసారి ద్రోహానికి పాల్పడ్డారని ధ్వజమెత్తారు. - మిగతా2లో


## సైబర్ నేరాల కేసు మరో కీలక మలుపు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** సత్తుపల్లి సైబర్ నేరాల కేసు మరో కీలక మలుపు తిరిగింది. ఈ కేసుకు సంబంధించి మరో ముగ్గురు బ్యాంక్ ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేశారు. సైబర్ క్రైమ్ కేసులో సీఆర్‌వోలు ఓర్సు కృప, మంద శ్రీహరిబాబు, బీఆర్‌వో జుంజునూరి రాధాకృష్ణను సత్తుపల్లి సీఐ శ్రీహరి - మిగతా2లో

## హర్మూజ్‌ను తెరిచేందుకు బ్రిటన్ ప్రయత్నాలు...

## భారత్ సహా 40 దేశాలకు ఆహ్వానం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కీలకంగా మారిన హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడానికి సుమారు 40 దేశాలతో చర్చిస్తున్నట్లు బ్రిటన్ వెల్లడించింది. ఈ జలసంధిని తెరవడానికి బ్రిటన్ నేతృత్వంలో ప్రయత్నాలు - మిగతా2లో

## ఏప్రిల్ 24 నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఈ నెలాఖరు నుంచి స్కూళ్లకు సెలవులు ప్రారంభం కానున్నాయి. నెలాఖరులోగా సిలబస్ పూర్తి చేసి, పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చింది. ఎండలు దంచికొడుతున్న క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఊరటనిచ్చే వార్త చెప్పింది. వేసవి సెలవుల - మిగతా2లో

## అమరావతికి చట్టబద్ధతకు థాంక్స్

### ప్రధాని మోడీని కలిసి లోకేశ్ కృతజ్ఞతలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** అమరావతికి చట్టబద్ధత బిల్లుకు బుధవారం లోక్‌సభ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ బిల్లుకు లోక్‌సభలో ఏకగ్రీవ ఆమోదం లభించింది. వైసీపీ మినహా మిగిలిన పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. గురువారం బిల్లును రాజ్యసభలో ప్రవేశ - మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్
GENERAL NEWS

## చేనేత ఆర్డర్ల రద్దుతో కార్మికుల పై కక్ష

-మొదటిపేజీ తరువాయి

ఏటా సుమారు రూ.105 కోట్ల యూనిఫాంల ఆర్డర్ ఇచ్చేవారని.. ఇప్పుడు దాని రద్దుతో వేలాది మందికి ఉపాధి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతల ఉపాధి సంక్షోభంలో పడిందని కవిత ధ్వజమెత్తారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 393 చేనేత సహకార సంఘాలపై తీవ్ర ప్రభావం చూపనుందని.. కార్మికులు వీధిన పడే దుస్థితి వచ్చిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ శాఖలకు చెందిన దుప్పట్లు, దుస్తులకు సంబంధించి రూ.200 కోట్ల ఆర్డర్లను కూడా తెలంగాణ చేనేతలకు ఇవ్వలేదని ఆరోపణలు గుప్పించారు.ఆర్డర్లు ఇవ్వకుండా సంస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు కవిత. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మికులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు కల్వకుంట్ల కవిత.

## కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ

-మొదటిపేజీ తరువాయి

వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి నిధులు తీసుకొని కాళేశ్వరం నిర్మించారని కేంద్ర మంత్రి తెలిపారు. భద్రాచలంలో ఉన్న గ్రామాలు ఏపీ పునర్విభజన చట్టంలో చేర్చారని అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. ఎన్నికల ముందు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపి కేసీఆర్‌ను జైలుకు పంపిస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మాజీ సీఎం పై ఎందుకు విచారణ జరపలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిలదీశారు. ఈ క్రమంలో కాళేశ్వరం అంశంపై రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, సురేశ్‌రెడ్డి వ్యాఖ్యల పై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మేడిగడ్డ పనికిరాకుండా పోవడానికి బీఆర్ఎస్ కారణమని, ఇదే విషయాన్ని నిపుణుల కమిటీ కూడా చెప్పిందన్నారు. కాళేశ్వరాన్ని కేసీఆర్ కుటుంబం ఓ ఏటీఎంలా వాడుకుంది. ఇంజినీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. రూ.లక్షకోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారు. కేసీఆర్ ను జైల్లో పెడతానన్న సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఏం చేశారు. ఆనాడు 7 మండలాల విలీనానికి కేసీఆర్ ఒప్పుకున్నారు. విలీనం తర్వాత కూడా సోనియా గాంధీ ఇంటికి ఆయన వెళ్లారని కిషన్‌రెడ్డి అన్నారు.

## సైబర్ నేరాల కేసు మరో కీలక మలుపు

-మొదటిపేజీ తరువాయి

సత్తుపల్లి సైబర్ నేరాల కేసు మరో కీలక మలుపు తిరిగింది. ఈ కేసుకు సంబంధించి మరో ముగ్గురు బ్యాంక్ ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేశారు. సైబర్ క్రైమ్ కేసులో సీఆర్‌వోలు ఓర్సు కృప, మంద శ్రీహరిబాబు, బీఆర్‌వో జుంజునూరి రాధాకృష్ణను సత్తుపల్లి సీఐ శ్రీహరి అరెస్టు చేశారు. ఈ కేసులో ఉడతనేని వికాస్ చౌదరి, బొప్పన నాగప్రియ, చంద్రుగొండకు చెందిన బ్యాంక్ మేనేజర్ అఖిల్ అబ్దుల్ ఇప్పటికే అరెస్టయిన సంగతి తెలిసిందే. అయితే, విచారణ సందర్భంగా తాజాగా అరెస్టయిన ముగ్గురు నిందితులు వారికి సహకరించినట్లు తేలింది. ఈ మేరకు ఓర్సు కృప, మంద శ్రీహరి బాబు, బీఆర్‌వో జుంజునూరి రాధాకృష్ణను సీఐ శ్రీహరి అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. కాగా, రూ.549.95 కోట్లు దోచుకున్న కేసులో వీరిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులంతా అంతర్జాతీయ సైబర్ నేరస్థులతో చేతులు కలిపినట్లు విచారణలో పోలీసులు గుర్తించారు. షేర్ మార్కెట్లలో పెట్టుబడులు, బెట్టింగ్, మ్యాట్రిమోనీ, రివార్డు పాయింట్లు, గేమింగ్, కరెన్సీ వంటి మోసాలకు నిందితులు పాల్పడినట్లు పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించి 24 మంది పై కేసు నమోదు కాగా ఇప్పటికే చాలా మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు పోలీసులు.

## హర్మూజ్‌ను తెరిచేందుకు బ్రిటన్ ప్రయత్నాలు...
## భారత్ సహా 40 దేశాలకు ఆహ్వానం

-మొదటిపేజీ తరువాయి

ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కీలకంగా మారిన హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడానికి సుమారు 40 దేశాలతో చర్చిస్తున్నట్లు బ్రిటన్ వెల్లడించింది. ఈ జలసంధిని తెరవడానికి బ్రిటన్ నేతృత్వంలో ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందుకోసం ఆ దేశం పలు దేశాలతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం 40 దేశాలను ఆహ్వానించింది. ఈ జాబితాలో భారత్ కూడా ఉంది. భారత్ తరపున విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఇందులో వర్చువల్‌గా పాల్గొంటారని తెలుస్తోంది. ఈ సమావేశంలో అమెరికా పాల్గొనడం లేదు. హర్మూజ్ జలసంధిని తెరవడానికి ప్రపంచ దేశాలు ప్రయత్నించాలని ట్రంప్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బ్రిటన్ స్పందించింది. భారత్‌తో పాటు ఫ్రాన్స్, జర్మనీ, కెనడా, యూఏఈ సహా 40 దేశాలు ఈ వర్చువల్ సమావేశంలో పాల్గొననున్నాయి. వచ్చే వారం ఈ సమావేశం ఉండనుంది. ఈ సమావేశానికి బ్రిటన్ విదేశాంగ మంత్రి కూపర్ అధ్యక్షత వహించనున్నారు. ఇరాన్ వైఖరి ప్రపంచ ఆర్థిక భద్రతను దెబ్బతీస్తోందని కూపర్ ఆందోళన వ్యక్తం చేశారు.

## ఏప్రిల్ 24 నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

-మొదటిపేజీ తరువాయి

ఈ నెలాఖరు నుంచి స్కూళ్లకు సెలవులు ప్రారంభం కానున్నాయి. నెలాఖరులోగా సిలబస్ పూర్తి చేసి, పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చింది. ఎండలు దంచికొడుతున్న క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఊరటనిచ్చే వార్త చెప్పింది. వేసవి సెలవుల షెడ్యూల్‌ను అధికారికంగా ఖరారు చేసింది. వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని స్కూళ్లకు సెలవులను అధికారులు ముందుగానే ప్రకటించారు. విద్యాశాఖ తాజా ప్రకటన ప్రకారం.. తెలంగాణలోని స్కూళ్లకు ఈ ఏడాది ఏకంగా 48 రోజుల పాటు వేసవి సెలవులు ఉండనున్నాయి. ఏప్రిల్ 24వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు ఈ సెలవులు అమల్లో ఉంటాయి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలకు ఈ నిబంధన వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. సుదీర్ఘ వేసవి సెలవుల అనంతరం జూన్ 12న తిరిగి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. సెలవులు ప్రారంభమయ్యే లోపు సిలబస్ పూర్తి అయ్యేలా చూడాలని ప్రభుత్వం పాఠశాలల యాజమాన్యాలకు సూచించింది. అవసరమైతే విద్యాపరంగా ఎలాంటి అంతరాయం లేకుండా వారానికి ఒకసారి అదనపు తరగతులు నిర్వహించవచ్చని తెలిపింది.

# రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలు

-మొదటిపేజీ తరువాయి

మీరు ఇచ్చిన ఈ ఫలితాలు మా బాధ్యతను మరింత పెంచాయి. ప్రభుత్వ పథకాలు అంటే కాగితాలపై కాదు... ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తేవాలన్నది మా సంకల్పం. ఆ ఉద్దేశంతోనే 'ప్రజాపాలన– ప్రగతిప్రణాళిక' పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించాం. మార్చి 6 నుండి 99 రోజుల పాటు, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగాలి. ఊరు వాడ సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రతి అధికారి పని చేయాలి. వేగంగా ఫైళ్ల క్లియరెన్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలి. మహాలక్ష్మి... ఉచిత బస్సుసౌకర్యం, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, మహిళా సాధికారత వంటి పథకాలు అర్హులకు చేరేలా ఈ కార్యక్రమం జరగాలి. తెలంగాణ రైజింగ్ 2047' విజన్ తో ఆర్థికంగానే కాక, అన్నీ రంగాల్లో తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ గా నిలపాలన్నది మన సంకల్పం. ఈ సంకల్పంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి. క్యూర్,ప్యూర్, రేర్‌గా రాష్ట్రాన్ని వర్గీకరించుకున్నాం. వాటి పరిధిలో సేవా, తయారీ, వ్యవసాయ రంగాల్లో ప్రపంచానికి ఆదర్శంగా మనం ఎదగాలి. 99 రోజుల కార్యాచరణ ఒక సాధారణ కార్యక్రమం కాదు.. ఒక దీక్ష. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఒక్కటై... దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా ఎదగాలి. ఇదే నా కల. ఆ కలను సాకారం చేయడంలో ప్రతి తెలంగాణ బిడ్డ భాగస్వామి కావాలి. మీ అందరి సహకారాన్ని కోరుకుంటూ మీ రేవంత్ రెడ్డి అన్న సందేశాన్ని విడుదల చేశారు.

# నెలాఖరుకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు

-మొదటిపేజీ తరువాయి

ఈ నెలాఖరులోగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక పక్రియను ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు. ఇప్పటికే మొదటి విడతలో భాగంగా నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కేటాయించారు. చాలా వరకు ఇళ్ల నిర్మాణాలు కూడా పూర్తి కావచ్చాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు అందే వరకు ఈ పక్రియ కొనసాగుతుందని.. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారులకే మేలు చేకూర్చడమే ప్రజా ప్రభుత్వం ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు. ఏప్రిల్ నెలాఖరులోగా రెండో విడతకు సంబంధించిన మార్గదర్శకాలు, ఎంపిక జాబితాపై అధికారులు కసరత్తు పూర్తి చేయనున్నారు. .తమ ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం కాకుండా, కోటి మంది మహిళలను 'కోటీశ్వరులుగా' తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తోందని మంత్రి తెలిపారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం 'ఇంటిగ్రేటెడ్ భూభారతి' పోర్టల్‌ను ఆవిష్కరించిన ఆయన.. ఇది ప్రజలకు భూమికి సంబంధించిన అన్ని హక్కులను భద్రపరుస్తుందని వివరించారు. భూమి రికార్డుల్లో పారదర్శకత తీసుకురావడమే ఈ పోర్టల్ ప్రధాన ఉద్దేశం అన్నారు.

# చికెన్ బంద్‌తో దిగివచ్చిన పౌల్ట్రీలు

-మొదటిపేజీ తరువాయి

దీనితో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చికెన్ సెంటర్ల నిర్వా హకులు బంద్‌ను విరమించుకోవాలని నిర్ణయించు కున్నట్టు ఉమ్మడి వరంగల్ జిల్లా బ్రాయిలర్ ట్రేడర్స్ అసోసియేషన్ నేతలు తెలిపారు. బంద్ ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. బంద్‌ను విజయవంతం చేసినందుకు చికెన్ సెంటర్ల నిర్వాహకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఒక్కరోజు చికెన్ సెంటర్ల బంద్‌తో నాటు కోళ్లకు డిమాండ్ పెరిగింది. బ్రాయిలర్ కోళ్ల అమ్మకాలు లేకపోవడంతో మాంసం ప్రియులు నాటు కోళ్లను ఎక్కువగా కొనుగోలు చేసారు. దీంతో వీరు కూడా ధరలు పెంచి అమ్మారు. నాటు కోడి రేటు ఎక్కువగా ఉంటుంది కనుక సాధారణ రోజుల్లో వీటి అమ్మకాలు తక్కువగా ఉంటాయి. నాటు కోళ్లను ఇష్టపడేవారు మాత్రమే వీటిని కొనుగోలు చేస్తారు. బంద్‌తో నాటు కోళ్ల పెంపకం దారులు వీటిని మార్కెట్‌కు తరలించారు. సాధారణ ధరకన్నా కాస్త ఎక్కువైనా కొనుగోలు చేశారు. చికెన్ సెంటర్ల బంద్‌తో మాంసం విక్రయాలు కూడా 20 నుంచి 25 శాతం పెరిగినట్టు మాంసం విక్రయదారులు తెలిపారు. బుధవారం నుంచి చికెన్ సెంటర్ల బంద్ జరుగుతున్న దృష్ట్యా ముందే మేల్కొన్న మాంసం విక్రయదారులు కాస్త ఎక్కువగానే జీవాలను కోసి ఉదయం నుంచే సిద్ధంగా ఉంచారు. చికెన్ అమ్మకాలు లేకపోవడంతో ప్రత్యామ్నాయంగా మాంసం కొనుగోలు చేయడానికి ఎక్కువ మంది మొగ్గు చూపారు. చికెన్ సెంటర్ల బంద్‌లో భాగంగా బుధవారం హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరిగిన మహా ధర్నాలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి చికెన్ సెంటర్ల నిర్వాహకులు పాల్గొన్నారు. తమ డిమాండ్లను తక్షణం పరిష్కరించాలని నినాదాలు చేశారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసు కోవాలని, విధాన పరంగా చికెన్ ధరలు, కమిషన్ మార్జిన్ ధరలు నిర్ణయించాలని, చిల్లర చికెన్ వ్యాపారులు లేకుండా చేయాలని పౌల్ట్రీ కంపెనీలు చేస్తున్న కుట్రను అడ్డుకోవాలని కోరుతూ నినాదాలు చేశారు.

# సమస్యలు తెలుసుకోవడమే గ్రామసభల లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

దీనిలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు రంగారెడ్డి జిల్లా మాహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ 2047 విజన్‌తో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశమన్నారు. మనమందరం ఈ ప్రగతి పాలనలో భాగస్వాములం కావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే గ్రామసభ ముఖ్య ఉద్దేశం అని సి.ఎస్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలతో పాటు, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్ని హాస్టళ్లు, స్కూళ్లలో డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం, వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు. మహిళా సాధికారత కొరకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూనిఫాం కుట్టే పనులు, ఆర్టీసీ డ్రైవింగ్ శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమని సి.ఎస్ అన్నారు. కళ్యాణ్ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.

# రాజ్యసభలో పలికింది కిషన్ రెడ్డి, పలికించింది రేవంత్ రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

ఏడు మండలాలను ఏపీకి అప్పగించాలనేది విభజన చట్టంలో ఉందని కిషన్ రెడ్డి పేర్కొనడం చారిత్రక అవాస్తవమే కాదు, తెలంగాణకు చేస్తున్న తీరని ద్రోహం కూడా అన్నారు. విభజన చట్టానికి సవరణ తెచ్చి ఆర్డినెన్స్ ద్వారా ఏడు మండలాలను ఏపీకి కట్టబెట్టింది ముమ్మాటికి బిజెపి ప్రభుత్వమే అన్నారు. ఈ పాపంలో కిషన్ రెడ్డి పాత్ర కూడా ఉందని అన్నారు. ఉద్యమం సమయంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చి, మీరు చేసిన ద్రోహాన్ని ఎండగట్టిన విషయాన్ని మరిచిపోయారా అని కిషన్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. కిషన్ రెడ్డి పార్లమెంట్ సాక్షిగా చరిత్ర వక్రీకరణకు పాల్పడి ఈరోజు తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించారని ధ్వజమెత్తారు. ఇది వారి కుట్రకు నిదర్శనమని విమర్శించారు.

**రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్నే కిషన్ రెడ్డి ప్రస్తావించారు**

కాళేశ్వరం ప్రాజెక్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్నే ఈరోజు కిషన్ రెడ్డి పార్లమెంట్‌లో చేయడం కాంగ్రెస్, బిజేపీ చీకటి పొత్తుకు సాక్ష్యమని ఆరోపించారు. ప్రపంచంలోనే అతి పెద్ద బహుళ దశల ఎత్తిపోతల ప్రాజెక్టుగా కాళేశ్వరం నిర్మించడం అబద్ధమా? అని నిలదీశారు. 148 మీటర్ల దిగువ ప్రాంతం నుంచి 618 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోయడం అబద్ధమా? ఈరోజు, ఈ నిమిషానికి మండుటెండల్లో సైతం కాళేశ్వరం ప్రాజెక్ట్ కాల్వల ద్వారా జలాలు రైతుల పొలాలకు చేరుతుండటం అబద్ధమా? ఏది అబద్ధమో కిషన్ రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. పంట పొలాల్లో పారుతున్న కాళేశ్వరం జలాలను చూపించేందుకు నేను సిద్ధం వచ్చేందుకు మీకు దమ్ముందా? అని సవాల్ చేశారు. మీరు క్యాబినెట్ మంత్రిగా ఉండి, ఏ ప్రభుత్వం అయినా ప్రజా ధనంతోనే నిర్మాణాలు చేస్తుందన్న ఇంగితం మరిచి కేసీఆర్ జేబులోంచి డబ్బు ఖర్చు పెట్టారా? అని అడగడం మీ అవివేకానికి, అతి తెలివికి నిదర్శనమని దుయ్యబట్టారు. మీ బిజేపీ ప్రభుత్వం నిర్మిస్తున్న జాతీయ రహదార్లు, ప్రాజెక్టులకు మీ సొంత పైసలు ఖర్చు పెడుతున్నారా? అని ప్రశ్నించారు. ఆ పైసలు దుబాయ్‌లో ముద్రిస్తున్నారా? లేక మీ జేబుల్లో నుండి ఖర్చు చేస్తున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు సభలో పలికింది కిషన్ రెడ్డే కానీ పలికించింది మాత్రం రేవంత్ రెడ్డేనని వ్యాఖ్యానించారు. 8 మంది బీజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి తెలంగాణ వాదాన్ని వినిపించకపోవడం సిగ్గుచేటు హరీశ్ రావు అన్నారు.

# అమరావతికి చట్టబద్ధతకు థాంక్స్

-మొదటిపేజీ తరువాయి

అమరావతికి చట్టబద్ధత బిల్లుకు బుధవారం లోక్‌సభ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ బిల్లుకు లోక్‌సభలో ఏకగ్రీవ ఆమోదం లభించింది. వైసీపీ మినహా మిగిలిన పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. గురువారం బిల్లును రాజ్యసభలో ప్రవేశ పెట్టారు. హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో అమరావతికి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ ఆమోదించిన నేపథ్యంలో మంత్రి నారా లోకేశ్ భారత ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఐదుకోట్ల మంది ప్రజల ఆకాంక్ష అయిన అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పూర్తి మెజార్టీతో లోక్‌సభలో ఆమోదం లభించడానికి కృషి చేసిన ప్రధాని మోదీకి లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం ఉదయం పార్లమెంట్ హాలులో మంత్రి లోకేశ్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. దేశంలో ఉన్న అన్ని పార్టీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు నిలిపి అమరావతికి చట్టబద్ధత కల్పించిన ప్రధాని మోదీకి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు.లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన వెంటనే మంత్రి నారా లోకేశ్ ఆగమేఘాలపై ఢిల్లీ వెళ్లారు. కూటమి పార్టీ ఎంపీలను అభినందించారు. ఉదయం ప్రధానమంత్రి మోదీని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి చూపిన నిబద్ధతను మంత్రి లోకేశ్ ప్రశంసించారు.

# ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దురాక్రమణ దాడిని నిలిపివేయాలి

-8న కొత్తగూడెంలో శాంతి ర్యాలీ.
-రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్షం తీర్మానం

కొత్తగూడెం ఆర్ సి 02 ఏప్రిల్ (తెలంగాణ పత్రిక)

ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దేశాలు ఫిబ్రవరి 28న దురాక్రమణ పూరిత క్షిపణి దాడికి దిగగా అది నేడు పశ్చిమాషియా లో మినీ యుద్ధం గా మారిపోయిందని తక్షణమే దురాక్రమణ దాడిని నిలిపివేయాలని అఖిలపక్షం నాయకులు అన్నారు. కొత్తగూడెం రైటర్ బస్తి ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నాయకులు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గొని నాగేశ్వరరావు, మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షులు నయీం ఖురేషి, కాంగ్రెస్ టీపీసీసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బాలసౌరి, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు దేవదానం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు బుర్ర వీరభద్రం, బి ఎస్ పి పార్లమెంటరీ ఇంచార్జి తాండ్ర వెంకటేశ్వర్లు, బీఎస్పీ జిల్లా నాయకులు పాత్రికేయులు కురుమల శంకర్,తెలుగుదేశం జిల్లా నాయకులు కోటయ్య,ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి జె సీతారామయ్య లు ప్రసంగిస్తూ స్వాతంత్ర సార్వభౌమత్వ దేశమైన ఇరాన్ ను పూర్తిగా నియంత్రణలోకి తెచ్చుకోవడం కోసం గతంలో ఇరాక్ లిబియా తైతర దేశాలపై సాగించినట్లుగానే కనివిని ఎరుగని రీతిలో నెలకు పైబడి భారీ స్థాయిలో క్షిపని బాంబుల దాడి అమెరికా ఇజ్రాయిల్ కొనసాగిస్తుంది. ఇరాన్ అమెరికాకు చర్చలు జరుగుతున్న సమయంలోనే అమెరికా ఏకపక్షంగా ఒక స్కూల్ పై బాంబులు వేయడంతో 150 మంది పిల్లలు విద్యార్థులు చనిపోయారని ఆ దేశాన్ని చంపివేశారని, ఇప్పటికే 1500 మంది పౌరులు ప్రభుత్వ ఆస్తులు, ప్రజల ఆస్తులు కూల్చివేశారని దీనివల్ల తీవ్రమైన నష్టం ఏర్పడి ఇరాన్ చివరికి హర్మూజ్ జనసంధిని మూసి వేయడంతో ప్రపంచ దేశాలకు ఆయిల్ సరఫరా సరిగా లేకపోవడంతో పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారన్నారు ఎలాంటి ఆంక్షలు లేకుండా ఐక్యరాజ్యసమితి తీర్మానం లేకుండా స్వతంత్ర సార్వభౌమత్వం కలిగినటువంటి దేశాలపై అమెరికా తన ఆధిపత్యం కోసం ఎలా దాడులు నిర్వహిస్తుందని వారు అన్నారు. ఈ దాడుల వలన రేపు ప్రపంచంలో విపరీతమైన ధరలు పెరిగిపోయి ప్రజలు జీవించలేరని ఇలాంటివి దాడులు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు మేధావులు ఖండించాలని మార్పిలుపునిచ్చారు. ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ కలిసి చేస్తున్న దాడిని వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 8న కొత్తగూడెంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహిస్తుందని దీనికి ప్రజలు, ప్రజాస్వామికవాదులు, విద్యాసంస్థలు, యువకులు, వివిధ సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సంజీవ్, కోశాధికారి మల్లికార్జునరావు పిడిఎస్ యు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డమరుకేష్, రోహిత్, వినయ్, జీవన్, సురేందర్, మరియు ఇతర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# పకడ్బందీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు







-సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరణ.
-ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సి.ఎస్.రామకృష్ణ రావు

రంగారెడ్డి, ఏప్రిల్ 02(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా... గురువారం జిల్లాలోని మహేశ్వరం మండలంలోని తుమ్మలూరు గ్రామ పరిధిలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా.. ముందుగా రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు.అనంతరం వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు.రైతు రుణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాల వివరాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజన పథకం – ఇంటర్మీడియట్ కు విస్తరణ, విభిన్న ప్రతిభావంత ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటారు వాహనాలు, పంటల వైవిధ్యం, సహజ సేంద్రీయ వ్యవసాయం పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వివిధ పథకాల లబ్ధిదారులు వారి అభిప్రాయాలను తెలియజేస్తూ..ప్రజా ప్రభుత్వంలో నిరుపేద లైన తమకి వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రజల సమస్యలను సి.ఎస్. కలెక్టర్ నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలను ఉద్దేశించి సిఎస్ మాట్లాడుతూ,,,2047 విజన్ తో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది గౌరవ ముఖ్యమంత్రి ఉద్దేశమన్నారు. మనమందరం ఈ ప్రగతి పాలనలో భాగస్వాములం కావాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ గ్యారంటీ పథకాలతో పాటు, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.అన్ని హాస్టళ్లు, స్కూళ్లలో డైట్ ఛార్జీలు,కాస్మెటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం, వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.మహిళా సాధికారత కొరకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూనిఫాం కుట్టే పనులు,ఆర్టీసీ డ్రైవింగ్ శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమని అన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ స్థాయిలోనే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, వైద్య సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా, గృహ జ్యోతి, మహాలక్ష్మి వంటి పథకాలు ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని, అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పిల్లల విద్యపై దృష్టి పెట్టడం, ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ వహించాలని అన్నారు.అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులు, దివ్యాంగులకు ట్రై సైకిళ్లను లబ్ధిదారులకు సిఎస్.అందజేశారు. గ్రామ సభ సమీపంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను సిఎస్ కలెక్టర్ గారితో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, జిల్లా అధికారులు శ్రీలత, సురేష్, వనజాత, శ్రీలక్ష్మి, లలితా దేవి, తాసిల్దార్, ఎంపీడీవో, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ పబ్లిక్ రీడింగ్ రూమ్ ఏర్పాటు

-విజ్ఞానాన్ని పంచుటలో ముందంజ.
-గ్రంథాలయాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్న చైర్మన్ పసుపులేటి వీరబాబు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2





జిల్లా గ్రంథాలయ సంస్థ భద్రాద్రి కొత్తగూడెం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక లో భాగంగా సుజాతనగర్ మండలం సర్వారం గ్రామంలో గ్రామపంచాయతీ నందు నూతన గ్రంథాలయం పబ్లిక్ రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగినది గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు అత్యంత చొరవ తీసుకొని పబ్లిక్ రీడింగ్ రూమ్ మంజూరు చేసారు. గ్రంధాలయలు దేవాలయాలని గ్రంథాలయాలు ఉపయోగించుకోవడం వల్ల మనిషి సమాజంలో ఒక మంచి ఆలోచనపరుడుగా మారడానికి గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయ విద్యార్థినీ విద్యార్థులకు భవిష్యత్తు పునాదులు వేసుకోవడానికి మార్గాలు అని సమాజంలో ఒక మనిషి మంచి వ్యక్తిత్వం అలవర్చుకోవాలంటే గ్రంథాలయాలు అందులో ఉండే పుస్తకాలు పాత్ర అతి ముఖ్యమైనది అని పసుపులేటి వీరబాబు అన్నారు అత్యంత చొరవ తీసుకొని గ్రంథాలయ ఏర్పాట్లు చేశారు. పబ్లిక్ రీడింగ్ రూమ్ ఏర్పాటుకు గ్రంథాలయ కార్యదర్శి కే కరుణ కుమారి సహాయ సహకారాలను అందించారు సర్వారంలో గ్రంథాలయాలు ఏర్పాటు చేయటం సంతోషంగా ఉంది అని సర్పంచ్ సునీత సంతోషాన్ని వ్యక్తపరిచారు. గ్రంథాల ఏర్పాటు చేయడంతో పని పూర్తి కాలేదని పౌరులు గ్రామ ప్రజలు దాన్ని వినియోగించుకున్నప్పుడే దానికి సార్థకత ఏర్పడుతుందని అన్నారు, గ్రంథాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని పుస్తకాలు అందించి సమాజ అభివృద్ధి పాటుపడాలని వీరబాబు సూచించారు టి పి సి సి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధిలో వీరబాబు చేయుచున్న అభివృద్ధి రాష్ట్రంలోని మంచి పేరు పొందిందని గ్రంథాలయాలు ఏర్పాటు చేయడం అభినందనీయం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్వారం సర్పంచ్ సునీత, సహకార సొసైటీ మాజీ చైర్మన్ మంద వీర హనుమంతు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబుగారు ఆఫీస్ ఇంచార్జ్ నవీన్ కుమార్ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



ఇల్లంతకుంట ఏప్రిల్ 2 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గజ్జల రాజశేఖర్ మాట్లాడుతూబహుజన హక్కుల కోసం పోరాడిన వీరుడు, గౌడ జాతి గర్వకారణమైన పాపన్న గౌడ్ త్యాగాలు, పోరాటాలను ఈ సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షులు గజ్జల రాజశేఖర్ గౌడ్, బత్తిని మల్లయ్య గౌడ్, ముంజ భాస్కర్ గౌడ్, అంతటి రమేష్ గౌడ్, బండారి శ్రీనివాస్ గౌడ్, ముంజ భూపతి గౌడ్, వంగ జ్ఞానేశ్వర్ గౌడ్, సుధగోని కిష్టయ్య గౌడ్, పంజాల సతీష్ గౌడ్, బొంగోని అనిల్ గౌడ్ తదితరులు, గౌడ సంఘ సభ్యులు మరియు యువకులు పాల్గొన్నారు.


## టీఎన్జీవోఎస్ అధ్యక్షుడికి ఘన సన్మానం



వేములవాడ,ఏప్రిల్,03, తెలంగాణ పత్రిక.

టీఎన్జీవోఎస్ కేంద్ర సంఘ అధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన మారం జగదీశ్వర్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ పక్షాన ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో టీఎన్జీవో సంఘం కీలక పాత్ర పోషించిందని, రాష్ట్ర నిర్మాణంలో ఉద్యోగుల భాగస్వామ్యాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, వారి హక్కులను సాధించడమే సంఘం ప్రధాన బాధ్యతగా పేర్కొన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా, ఉద్యోగుల సమస్యలపై రాజీపడకుండా పోరాడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ ఎలుసాని ప్రవీణ్ కుమార్, కార్యదర్శి గాజుల సుదర్శనం, సహా అధ్యక్షులు మెట్ట శ్రీకాంత్, కోశాధికారి మహమ్మద్ రియాజ్ పాషా, మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగినది.

## రాజన్న ఆలయంలో హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు





వేములవాడ, ఏప్రిల్, 02, తెలంగాణ పత్రిక.



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానం అభివృద్ధిలో భాగంగా శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారికి ఆలయ అర్చకులు, వేద పండితులు ఏకాంతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారికి విశేష అభిషేకాలు నిర్వహించారు. హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా వీరాంజనేయ స్వామివారికి మంత్రోచ్చారణల మధ్య సుప్రభాత ధారాభిషేకం, మహాపూజలు ఘనంగా నిర్వహించారు. దేవస్థానం పరిధిలోని అనుబంధ ఆలయాలలో పరివార దేవతలకు, ఆలయంలో ఉన్న హనుమాన్ మూలమూర్తులకు మేళతాళాల మధ్య వేద స్వస్తి మంత్రాలతో చందనాభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాజన్న--భీమన్న ఆలయాలతో పాటు అనుబంధ ఆలయాలను మామిడాకులు, కొబ్బరాకులతో చేసిన తోరణాలు మరియు రంగురంగుల పూలతో అందంగా అలంకరించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి గారు పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా హనుమాన్ భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. దీంతో ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. ఆలయ అర్చకులు, వేద పండితులు పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

# భక్తి,శక్తి,ధైర్యానికి ప్రతీక హనుమంతుడు

**-హనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**





**రంగారెడ్డి, ఏప్రిల్ 02(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):**

హనుమాన్ జయంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని వివేకానంద కాలనీ, శ్రీనివాస కాలనీ, పరిగి రోడ్డులోని గల హనుమాన్ దేవాలయాలలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, హనుమంతుడు శ్రీరామునికి గొప్ప భక్తుడని, నమ్మకం బలం, ధైర్యానికి ప్రతీకని ఈ పండుగ మనకు భక్తి, వినయం, సేవాభావం నేర్పుతుందని, మనందరం కలిపి జరుపుకునే గొప్ప హిందూ పండుగని అన్నారు.ఈ వేడుకలలో మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి,పట్టణ కౌన్సిలర్లు అనితా రఘునాథ్ యాదవ్, బిఎస్ సుధీర్, పిల్లి శారద శేఖర్, మహదేవ్పూర్ సర్పంచ్ అనుషారవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కానుగు అనంతయ్య, వెంకట్రాంరెడ్డి, ఆకుల ప్రదీప్, నాయకులు అల్లాడ శేఖర్, శివ చారి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ నుంచే విద్యార్థి దశ ప్రారంభం

**-విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేసిన నాయకులు కానుగుల రవి ముదిరాజ్**



**రంగారెడ్డి,ఏప్రిల్ 02(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):**

అంగన్వాడీ నుంచే విద్యార్థి దశ ప్రారంభం అవుతుందని,ప్రతి ఒక్కరు విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలకు కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలను పంపించాలని అన్నారు నాయకులు,యువజన సంఘం అధ్యక్షులు కానుగుల రవి కుమార్ ముదిరాజ్. కేశంపేట మండలం దత్తాయ పల్లి గ్రామంలో అంగన్వాడి విద్యార్థులకు ఎగ్స్ తినడానికి గాను సొంత ఖర్చులతో ప్లేట్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతు, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు ప్రోత్సహించడానికి సహాయం ప్రశంసనీయమని అన్నారు. మున్ముందు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో మీ సేవలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జ్యోతి, స్వాతి రెడ్డి,సురేందర్ రెడ్డి, యాదయ్య, నీలమ్మ, సుజాత, అశ్విని, తదితరులు పాల్గొన్నారు.

# హలో కడ్తాల్...ఛలో నాంపల్లి

**-జన జాగరణ జాతర పోస్టర్ ను ఆవిష్కరణ**

**రంగారెడ్డి, ఏప్రిల్ 02(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):**



హలో కడ్తాల్, ఛలో నాంపల్లి ఎగ్జిబిషన్ అంటూ పిలుపు నిస్తున్నారు జన జాగరణ జాతర నాయకులు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం మక్త మాదారం గ్రామం ఏప్రిల్ 19 ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు జాగరణ జాతర కార్యక్రమానికి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే జన జాగరణ జాతర కార్యక్రమానికి గాను మక్త మాదారం గ్రామ ప్రజలను ఆహ్వానించడం జరిగిందని మీడియా కు తెలిపారు. ఇందులో భాగంగా అందుకు సంబందించిన పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పెదవుర బ్రహ్మయ్య, దూదిగామ వీరన్న సత్యనారాయణ గౌడ్, బొల్గం నరేష్ గౌడ్, బొల్గం శ్రీకాంత్ గౌడ్, జనీల్, రాజు, రమేష్, శివ, రాములు, కాశయ్య పాల్గొన్నారు.

## ఘనంగాశ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి వేడుకలు

**-గూడూరు మండల కేంద్రం లోని గౌడకులజనుల ఆధ్వర్యంలో**

**కొత్తగూడ/గంగారంఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)**



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం లో గురువారం రోజున గౌడ కుల జనుల ఆధ్వర్యంలో, బహుజన వీరుడు శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి సందర్భంగా, అందరూ ఆ మహావీరుని స్మరించుకుంటూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో గోపా జిల్లా కోశాధికారి కంకటి ముక్తేశ్వర్ గౌడ్, మండల గోపా అధ్యక్షుడు సమ్మెట సుధాకర్ గౌడ్, గోపా కోశాధికారి కన్న వెంకన్న గౌడ్, కమిటీ సభ్యులు పొగాకు వెంకటేశ్వర్లు గౌడ్, మేడి ప్రవీణ్ గౌడ్, గోపగాని శ్రీనివాస్ గౌడ్, కొయ్యడ సారంగపాణి గౌడ్ లతో పాటుగా, గూడూరు పట్టణ గౌడ యూత్ అసోసియేషన్ సభ్యులు కప్పల అనిల్ కిషోర్ గౌడ్, పానుగంటి రామకృష్ణ గౌడ్, బత్తిని శంకర్ గౌడ్, పూజారి సందీప్ గౌడ్, నలమాస సురేష్ గౌడ్, భీమగాని వేణు గోపాల్ గౌడ్, పానుగంటి అజయ్ గౌడ్, బొల్లికొండ రాజు గౌడ్, కోల రంజిత్ గౌడ్, బుర్ర జోగులు గౌడ్, నలమాస శ్రీనివాస్ గౌడ్, బొల్లికొండ శ్రీనివాస్ గౌడ్, ముత్యం వెంకన్న మేరుగు మల్లయ్య గౌడ్, బాల్నే సూరిబాబు గౌడ్, బాల్నే సురేష్ గౌడ్, బాలగోని శ్రీధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# చండూరులో విజయవంతమైన వార్డు సభలు

**చండూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2**





చండూరు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ)"లో భాగంగా వార్డ్ సభ కార్యక్రమాన్ని, గురువారం నాడు శీలా అనసూయ శంకర్ రావ్ గార్డెన్స్ చండూరు, అంగడిపేట వార్డ్ ఆఫీస్ వద్ద విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్మన్, వార్డ్ కౌన్సిలర్లు మరియు మునిసిపాల్ అధికారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే అటవీ శాఖ, విద్యుత్ శాఖ, వ్యవసాయ శాఖ, రెవిన్యూ శాఖ, పోలీస్ శాఖ, సాంఘిక సక్షేమ శాఖ ఆరోగ్య ఉ విద్య శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరైనారు. వార్డ్ సభ ముఖ్య ఉద్దేశాలు: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం.

ప్రజల సమస్యలను నేరుగా వినడం మరియు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం. అభివృద్ధి కార్యక్రమాలపై పారదర్శకత కల్పించడం. చర్చించిన ముఖ్య అంశాలు: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి, మౌలిక వసతుల అభివృద్ధి. డ్రైనేజ్, రోడ్లు, వీధి దీపాలు వంటి సమస్యలపై చర్చ. పింఛన్లు, సంక్షేమ పథకాల అమలు పరిస్థితి పన్నుల చెల్లింపుపై అవగాహన చండూరు మునిసిపాలిటి పరిధిలో అమలవుతున్న పలు ప్రభుత్వ పథకాల అమలు పెంపొందించారు. ప్రజా పాలనలో ప్రజల భాగస్వామ్యులు అవ్వాలని తెలియజేశారు. లబ్దిదారుల అభిప్రాయాలను సేకరించారు. అధికారుల సూచనలు ప్రసంగాలు ఆర్డీవో శ్రీదేవి మాట్లాడుతూ జెండర్ ఈక్వాలిటీ (లింగ సమానత్వం) ప్రాముఖ్యతను వివరించారు. చిన్నప్పటి నుంచే పిల్లల్లో లింగ సమానత్వ భావన పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆమె ప్రత్యేకంగా నొక్కిచెప్పారు. చైర్పర్సన్ కోడి శ్రీనివాసులు, మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. పట్టణంలో పందుల బెడదను పూర్తిగా నివారించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణాన్ని స్వచ్ఛమైన నగరంగా తీర్చిదిద్దేందుకు కంకణబద్ధులమై ఉన్నామని, ఆ దిశగా సమగ్ర కార్యాచరణ చేపడుతున్నామని వెల్లడించారు. అలాగే చండూరు మున్సిపాలిటి అభివృద్ధినే ధ్యేయంగా తీసుకుని ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. కమిషనర్ ఎల్ మల్లేశం మాట్లాడుతూ చండూరు మున్సిపాలిటి పరిధిలో అమలు అవుతున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి సమగ్రంగా వివరించారు. చండూరు మున్సిపాలిటి సాధిస్తున్న పురోగతిని, భవిష్యత్ అభివృద్ధి పనుల గురించి తెలియజేయడమైనది. సీఐ ఆదిరెడ్డి, మాట్లాడుతూ యువత డ్రగ్స్కు దూరంగా ఉండాలని, అలాగే మైనర్లు వాహనాలు నడపకూడదని స్పష్టంగా సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు తెలియజేశారు. అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, సాధ్యమైనంతవరకు పూర్తిగా మానేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. చేనేత జౌళి శాఖ అధికారులు ఏ.డి. ద్వారక, గోపాల్ లు మాట్లాడుతూ చండూరు మున్సిపాలిటీ నందు 120 మందికి చేనేత కార్మికులకు 98 లక్షల రూపాయలు రుణమాఫీ అయిందని తెలుపుతూ అట్టీ డమ్మీ చెక్ ని చేనేత కార్మికులకు అందించారు. సోషల్ వెల్ఫేర్ శాఖ నుంచి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతి, భోజనం, విద్యా సౌకర్యాలు గురించి వివరించారు. అర్హత కలిగిన పిల్లలను సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రజలు తమ వార్డులకు సంబంధించిన సమస్యలను వివరంగా తెలియజేశారు. అధికారులు సంబంధిత శాఖల ద్వారా వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు ప్రజల సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఇట్టి కార్యక్రములో RDO చండూరు శ్రీదేవి , చైర్మన్ కోడి శ్రీనివాసులు, మునిసిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం, CI ఆది రెడ్డి, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు తెలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, భుషిపాక వాసు, సామ సుజాత యాదవ రెడ్డి, జెల్ల ధనమ్మ శ్రీనివాసులు, కొండ్రెడ్డి మధు, కోడి సుష్మ వెంకన్న, కలిమికొండ పారిజాత జనార్ధన్, కటకం రమేష్, I/c మేనేజర్ అరుణ, వార్డ్ ఆఫీసర్ సాయి రామ్, శ్రీరాములు, అరవింద్ రెడ్డి మరియు కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హెల్మెట్ వాడకం పై అవగాహన

**-లిరక్షకభటులు గ్రామస్తుల సమూహంతో వినూత్న రీతిలో బైక్ ర్యాలీ**

**-గ్రామస్తులందరూ ఏకమై 'సురక్షిత ప్రయాణం'పై అవగాహన సదస్సు**

**పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారంఏప్రిల్02. (తెలంగాణ పత్రిక)**



మహబూబాబాద్ జిల్లా, రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని చాటుతూ... కొత్తగూడ మండలంలోని పెగడపల్లి గ్రామం నేడు ఒక ఆదర్శవంతమైన కార్యక్రమానికి వేదికైంది. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే నినాదంతో గ్రామస్తులందరూ కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. గ్రామ ప్రధాన కూడలి నుండి ప్రారంభమైన ఈ ర్యాలీలో యువకులు, పెద్దలు అందరూ హెల్మెట్లు ధరించి పాల్గొనడం విశేషం. "హెల్మెట్ ధరించండి - సురక్షితంగా ఇంటికి చేరండి" అంటూ నినాదాలు చేస్తూ.. గ్రామంలోని పురవీధుల గుండా ర్యాలీ కొనసాగించారు. ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో తలకు గాయాలు కావడం వల్లే అత్యధిక మరణాలు సంభవిస్తున్నాయని, ఆ నిండు ప్రాణాలను కాపాడుకోవాలంటే హెల్మెట్ ఒక్కటే మార్గమని గ్రామస్థులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. తమ గ్రామాన్ని వంద శాతం హెల్మెట్ వాడకం గల గ్రామం గా తీర్చిదిద్దడమే, తమ లక్ష్యమని వారు ప్రతిజ్ఞ చేశారు. హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణాంతకమని, యువత ముఖ్యంగా వేగ నియంత్రణతో పాటు రక్షణ కవచాన్ని ధరించాలని పిలుపునిచ్చారు. ఎస్ఐ రాజ్ కుమార్ మాట్లాడుతూ... తల రాత మార్చే అధికారం దేవుడికి ఉంటే.. ఆ తలను కాపాడే బాధ్యత మాత్రం హెల్మెట్కే ఉందని అన్నారు. పెగడపల్లి గ్రామస్తులు చేపట్టిన ఈ వినూత్న ప్రయత్నం చుట్టుపక్కల గ్రామాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని, స్థానిక నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం స్థానిక పోలీస్ శాఖ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ సిబ్బందికి ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల ముగింపు





**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1**

సింగరేణి వ్యాప్తముగా గల ఎస్‌డపిసి సెక్యూరిటీ గార్డులకు విడతల వారీగా నిర్వహించే ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల లో భాగముగా 30.03.2026 నుండి నాలుగు రోజుల పాటు కొత్తగూడెం ఎస్‌డపిసి ట్రైనింగ్ సెంటర్ నందు నిర్వహించిన 55వ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు. ఈ సంధర్భముగా ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యం అని, మనం క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని, ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ అవసరం అని, ఈ శిక్షణ వలన డ్యూటీ జీవితం లోనే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ఉపయోగకరమైనదని, ఈ నాలుగు రోజుల శిక్షణా కాలంలో ట్రాఫిక్ రెగ్యులేటరీ చట్టం, మాండేటరీ, కాషనరీ, ఇన్ఫర్మేటరీ సిగ్నల్స్, ట్రాఫిక్ పాయింట్ మన్ డ్యూటీస్, క్రౌడ్ కంట్రోల్ వంటి అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే పూర్తి అవగాహన కలిగించడం జరిగినదని తెలిపారు. ఈ శిక్షణ వలన ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా, మెయిన్ గేటు వద్ద, చెక్ పోస్ట్ ల వద్ద రద్దీ లేకుండా సాఫీగా అందరు తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు దోహదం చేస్తుంది అని, యస్‌డ పిసి విభాగము పటిష్టంగా ఉండేందుకు కావలసిన అన్ని రకాల చర్యలు, యస్‌డ పిసి ట్రైనింగ్ సెంటర్ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు యాజమాన్యం అందిస్తుంది అని, కావున సెక్యూరిటీ సిబ్బంది అందరు మెరుగైన వృత్తి నైపుణ్యంతో, అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులు, స్థలాలను పరిరక్షించాలని, సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని తెలిపారు. అనంతరం ఉత్తమ ట్రైనీలుగా ఎంపిక అయిన వి. మురళీధర్, పి. చంద్రశేఖర్ కు బహుమతి ప్రదానం గావించారు. జ్యోతి అనాథ వృద్ధుల శరణాలయ నిర్వాహకులకు నిత్యవసరాలను వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో డి. నారాయణరెడ్డి, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్, కె.రాజనర్సు, జూనియర్ ఇన్స్ పెక్టర్, ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రం పరిశీలించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 2

పరీక్షా కేంద్రంలో నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. పరీక్షా గదుల్లో వెలుతురు, తాగునీరు, శౌచాలయాల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో పారదర్శకత, క్రమశిక్షణ పాటించడం అత్యంత ముఖ్యమని తెలిపారు.




పరీక్షలు నిబద్ధతతో, భాద్యతగా నిర్వహించాలని సూచించారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ పరిశీలనలో డిఈవో రాము, తహసీల్దార్ వరంధన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# భిక్కనూరు మండల కేంద్రంలో "భూ భకాసురుల" బాగోతం

-కన్న ఊరికి వెన్నుపోటు!
-పరిశ్రమకి పెద్ద మొత్తంలో భూమిని అమ్మే ఆ యజమాని ఎవరు...

భిక్కనూరు ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

శాంతియుతమైన భిక్కనూరు మండల కేంద్రం ఇప్పుడు భూదందాలకు, రాజకీయ కుట్రలకు నిలయంగా మారుతోంది. ఒకవైపు కాలుష్య కారక పరిశ్రమలు వద్దు అంటూ మండలం మొత్తం ఏకమై పోరాటం చేస్తుంటే, మరోవైపు కొందరు స్వార్థపరులు కన్నతల్లి లాంటి ఊరిని కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెడుతున్నారు. 'ఊరు పోతే మాకేంటి.. మా జేబులు నిండితే చాలు' అన్న చందంగా తయారైంది కొందరు రాజకీయ నాయకుల తీరు.

-ఎకరా కోటి 30 లక్షలు: ప్రజల ప్రాణాల కంటే డబ్బే ముఖ్యమా?

గ్రామానికి చెందిన ఒక ప్రముఖ వ్యక్తికి చెందిన స్థలాన్ని, ఓరసాయన కంపెనీకి కట్టబెట్టేందుకు ఒక ప్రముఖ రాజకీయ ప్రతినిధి పావులు కదిపినట్లు సమాచారం. ఈడీల్‌లో ఒక్కో ఎకరాకు కోటి 30 లక్షల రూపాయల భారీ ధర పలికినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యం,భావి తరాల భవిష్యత్తు కంటే ఆ నాయకుడికి డబ్బే పరమావధిగా మారింది. ప్రాణాంతక రసాయనాలు వెదజల్లే పరిశ్రమల వల్ల ఊరు స్మశానంగా మారే ప్రమాదం ఉందని తెలిసినా, ఈ భూ విక్రయానికి తెరలేపడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.




-చాపకింద నీరులా భూసేకరణ.. అధికారుల మౌనం వెనుక మతలబు ఏంటి?

మండల ప్రజలందరూ పరిశ్రమలకు వ్యతిరేకంగా ఉంటే, కంపెనీలు మాత్రం చాపకింద నీరులా భూసేకరణ సాగిస్తున్నాయి. దళారులు, రాజకీయ ప్రతినిధులు ఏకమై రైతులను ప్రలోభాలకు గురిచేస్తున్నారు.' 'డబ్బుల కోసం కన్న ఊరికి వెన్నుపోటు పొడుస్తున్న వీరు రేపు ప్రజలకు ఏ సమాధానం చెప్తారు?" అని బాధితులు ప్రశ్నిస్తున్నారు.

-జనవరి 07 నివేదిక ఏమైంది?

గత జనవరి 07 న జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో మెజారిటీ ప్రజలు పరిశ్రమలకు వ్యతిరేకంగా తమ గళాన్ని వినిపించారు. కానీ, ఆనివేదిక ఇప్పటి వరకు వెలుగు చూడకపోవడం వెనుక పెద్ద కుట్రే ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆనివేదికను తొక్కిపెట్టి, లోలోపల కంపెనీలకు అనుకూలంగా అడుగులు వేస్తున్నది ఎవరు? అనే ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

-ఊరిని ముంచే దళారులారా.. తస్మాత్ జాగ్రత్త!

భూములు అమ్ముకున్న వారు, అమ్ముకోవాలని ప్రోత్సహిస్తున్న దళారులు ఈ రోజు కాకపోయినా రేపైనా ప్రజలకు జవాబు చెప్పక తప్పదు. భూములు అమ్ముకున్న సంపన్నులు పట్టణాలకు వెళ్లి విలాసవంతమైన జీవితం గడపవచ్చు,కానీ భూమిని నమ్ముకున్న పేదలు,సామాన్య ప్రజలు ఈ కాలుష్యంలో ఎక్కడికి వెళ్లాలి? "మా ఊర్లని ముంచేసే పరిశ్రమల కోసం కన్నతల్లి లాంటి భూమిని అమ్మే దళారులు, యజమానులకు కాలం దగ్గర పడింది. ఊరి జనాల ప్రాణాలతో చెలగాటం ఆడితే చూస్తూ ఊరుకోం.'ఈ భూ దందాపై సమగ్ర విచారణ జరిపి, ప్రజాభి ప్రాయానికి విలువనివ్వాలని, లేనిపక్షంలో భిక్కనూరు మండలం పోరుబాట పట్టడం ఖాయమని స్థానిక స్వచ్ఛంద సంస్థలు హెచ్చరిస్తున్నాయి.

# మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం

-ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఏప్రిల్ 02. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో ని మార్క్ ఫెడ్ వారి సౌజన్యంతో వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం వారి ఆధ్వర్యంలో, మొక్క జొన్నల కొనుగోలు కేంద్రాన్ని మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు పెద్దపీట వేసిందని, అంతేకాకుండా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ని కూడా ఇస్తుందని, రైతు భరోసా నిధులు కూడా ఇస్తుందని, అంతేకాకుండా రైతు సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని, ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధరకే అమ్ముకోవాలని, అలాకాకుండా దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు మేజర్



గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్, మండల అధ్యక్షుడు చిట్టే వెంకన్న , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ మధు గౌడ్, నెక్కొండ ఏఎంసి మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి, బీరం శ్రీపాల్ రెడ్డి, చంటి స్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్ లు, వార్డు మెంబర్ లు, స్థానిక తహసిల్దారు నిమ్మతోట నాగ భవాని, ఎంపీడీవో అడ్లకట్ల సత్యనారాయణ, వారి వెంట మార్క్ ఫెడ్ అధికారులు, పిఎసిఎస్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ సర్పంచ్ లు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



-ప్రతి గ్రామంలో నిరుపేదల సొంత ఇంటి కల నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 2:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ మండలం చింతపెల్లి గ్రామపంచాయతీ నందు నూతన ఇందిరమ్మ ఇళ్ళు గృహప్రవేశంలో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి లబ్దిదారుల కుటుంబ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి గృహాన్ని ప్రారంభించారు. అనంతరం లబ్దిదారులను షాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల సొంత ఇంటికలను నెరవేర్చిన ప్రజా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో నిరుపేదల సొంత ఇంటి కలలు నెరవేరుస్తూ వారి కుటుంబాలలో ఆనంధాలు చూస్తుంటే ప్రజా ప్రభుత్వం లో భాగస్వామిని అయినందుకు గర్వంగా ఉందని అన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూనే నిరుపేదల సంక్షేమం కోసంఅసన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక వినూత్న పథకాలను అమలు



చేస్తూ పేదల సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తున్నారు అని అన్నారు. ప్రజా ప్రభుత్వానికి పేద ప్రజల ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని అనునిత్యం మీకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ శంకర్ నాయక్, వార్డ్ మెంబర్స్, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండలో శ్రీ వనదుర్గ పెద్దమ్మతల్లి ఉత్సవాలకు ఆహ్వానపత్రిక అందజేత

-ఈనెల 10న ప్రారంభం కానున్న శ్రీ వనదుర్గ పెద్దమ్మ ఉత్సవాలు



భిక్కనూరు ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

దోమకొండ పట్టణ కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ ఈనెల 10వ తేదీన ప్రారంభం కానున్న శ్రీ వనదుర్గ పెద్దమ్మతల్లి ఉత్సవాల సందర్భంగా ప్రముఖులకు ఆహ్వానాలు అందజేస్తున్నారు. ఇందులో భాగంగా భిక్కనూరు మాజీ జడ్పీటీసీ సభ్యుడు,కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద రమేష్ గారికి ఈ రోజు సంఘం ప్రతినిధులు ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నంద రమేష్ మాట్లాడుతూ,ముదిరాజ్ రాష్ట్ర జనాభాలో అధిక సంఖ్యలో ఉన్న బిసి సామాజిక వర్గాన్ని ప్రభుత్వం గుర్తించి వారికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. సమాజ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దోమకొండ పట్టణ అధ్యక్షుడు నగరపు నారాయణతో సంఘ సభ్యులు పున్న లక్ష్మణ్,అబ్రబోయిన స్వామి,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన హనుమాన్ మండల దీక్షలు



మంగపేట, ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక ):

మంగపేట మండలం కమలాపురం గ్రామంలోని భక్త హనుమాన్ దేవాలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. చిన్న హనుమాన్ జయంతిని పురస్కరించుకుని భక్తులు 41 రోజుల పాటు అత్యంత కఠినమైన నియమాలతో కొనసాగించే మండల దీక్షలను (హనుమాన్ మాలధారణ) గురువారం భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. శాస్త్రోక్తంగా మాలధారణ: ఆలయ అర్చకులు ఈశ్వర్ ఆనంద్ శర్మ ఆధ్వర్యంలో ఈ దీక్షా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, భక్తులకు మాలధారణ చేయించారు. ఈ సందర్భంగా భక్తుల 'జై హనుమాన్' నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. అర్చకుల సందేశం: ఈ సందర్భంగా అర్చకులు ఈశ్వర్ ఆనంద్ శర్మ మాట్లాడుతూ.. హనుమాన్ దీక్ష అనేది కేవలం శారీరక నియమం మాత్రమే కాదని, ఇది ఇంద్రియ నిగ్రహానికి, మానసిక ఉల్లాసానికి మరియు ఆధ్యాత్మిక బలానికి మార్గమని పేర్కొన్నారు. మండల కాలం పాటు నిష్టతో స్వామిని కొలిచే భక్తులకు ఆంజనేయుని అనుగ్రహంతో సకల కష్టాలు తొలగిపోతాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, హనుమాన్ దీక్షాపరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





- అలరించిన కుస్తీ పోటీలు

ముధోల్:02ఏప్రిల్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ తోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వ హించారు. గత రెండు రోజులు ముందు వీడిసి, గ్రామస్తుల ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయాలకు ప్రత్యేక విద్యుత్ దీపాలతో అలంకరించి అందంగా ముస్తాబు చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన ముధోల్ లోని దక్షిణముఖి హనుమాన్ ఆలయంలో అభిషేక పూజలు, జిల్లేడు ఆకులతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులు మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయ సమీపంలో ఉట్టిని కొట్టి జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని జటా శంకర ఆలయ ఆవరణంలో విడిసి ఆధ్వర్యంలో కుస్తీ పోటీలను నిర్వహించారు. దీంతో కుస్తీ పోటీల్లో పాల్గొనేందుకు మల్ల యోధులు మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల నుండే కాకుండా మహారాష్ట్ర నుంచి మల్లయోధులు హాజరై కుస్తీ పోటీల్లో పాల్గొన్నారు. గెలుపొందిన మండయోధులకు బహుమతిని అందజేశారు. హనుమాన్ ఆలయ వద్ద కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## పెద్దతూప్రా లో హనుమాన్ జయంతి వేడుకలు

రాజేంద్రనగర్ ఏప్రిల్ 02 తెలంగాణ పత్రిక.





రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలంలో హనుమాన్ జయంతి సందర్భంగా మండలం లోని పెద్దతుప్ర, రషీద్ తాండా , పెద్దతుప్ర తాండా గ్రామాల్లో గల హనుమాన్ దేవాలయాలలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమాలలో శంషాబాద్ మండలం ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్, సర్పంచులు అంకం సుమలత రాజు యాదవ్ ముడావత్ బిక్యా నాయక్, ఉప సర్పంచ్ దిద్యాల శేఖర్, వార్డు సభ్యులు దిద్యాల నరేష్ కుమార్, దిద్యాల రాజు, కేతావత్ శ్రీను నాయక్, బొద్దం శివ యాదవ్, రాము నాయక్, రవి నాయక్, భాస్కర్ నాయక్, మరియు ప్యాక్స్ డైరెక్టర్ దిద్యాల గౌతమ్, సీనియర్ నాయకులు ఎ. కుమార్ యాదవ్, డి. అంజయ్య, డి. కుమార్, కె. గోపాల్, డి.స్వామి, కె. అరవింద్, జి. సాయి, డి. సాయిబాబా, బి. విజయ్, కె. ప్రవీణ్, డి. శ్రీశైలం, బి. ప్రవీణ్, జి. శంకరయ్య, కె, లక్ష్మణ్, సిహెచ్. రవీందర్, కె. సుమన్, సిహెచ్. ప్రభాకర్, గణేష్ నాయక్, కె. శ్రీధర్, యదయ్య, నరేష్, కార్యదర్శి రాజేష్ గౌడ్, కరోబార్ చంద్రశేఖర్ మరియు గ్రామస్తులు తధితరులు పాల్గొన్నారు.

## రాంగ్ రూట్లో ఆర్టీసీ బస్సు ను డికొట్టిన కారు

-కారులో ప్రయాణిస్తున్న ఐదుగురికి గాయాలు




మంగపేట, ఏప్రిల్ 02( తెలంగాణ పత్రిక)

మండలంలోని వాడగూడెం పంచాయతీ పాలాయిగూడెం హనుమాన్ టెంపుల్ హోల్టింగ్ పాయింట్ వద్ద ఆగి ఉన్న మణుగూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును మణుగూరు నుండి మంగపేట వైపు వస్తున్న కారు రాంగ్ రూట్లో ముందు నుంచి ఢీ కొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న 5 గురికి గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మణుగూరు ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు ఏటూరు నాగారం నుండి మణుగూరు వెల్తూ పాలాయిగూడెం హనుమాన్ టెంపుల్ హోల్టింగ్ పాయింట్ వద్ద ప్రయాణీకులను దింపుతున్నది. ఈ క్రమంలో పెరికేడుకు చెందిన బాషబోయిన సుధాకర్ కుటుంబం మణుగూరులో బందువుల ఇంటిలో శుభకార్యానికి వెళ్లి వస్తూ ఎదురుగా ఉన్న ఆర్టీసీ బస్సును ఢీ కొట్టింది. ఆ ఘటనలో కారులోని సుధాకర్, రమ, సమ్మక్కలతో పాటు మరో ఇద్దరు గాయపడ్డారు. స్థానికులు 108కి సమాచారం అందించి వైద్యం కోసం ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అఖండ జ్యోతికి ప్రత్యేక గుర్తింపు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రాచీన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో చాళుక్యుల కాలం నుండి సుమారు 700--సంవత్సరాలుగా నిరంతరాయంగా వెలుగుతున్న అఖండ జ్యోతి (నందా దీపం)కు విశిష్ట గుర్తింపు లభించింది. భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయంలో అరుదైన విశేషంగా నిలిచిన ఈ పవిత్ర జ్యోతి, నిజాం కాలం నుండి నేటి వరకు ఎప్పుడూ ఆరిపోకుండా వెలుగుతుండటం గ్రామ ప్రజల అచంచల భక్తి, సంప్రదాయ పరిరక్షణ ఆధ్యాత్మిక నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది ఈ జ్యోతి గ్రామానికి ఐశ్వర్యం, సుభిక్షం, ధాన్యసమృద్ధి ప్రసాదిస్తుందని స్థానిక భక్తులు గాఢ విశ్వాసంతో భావిస్తున్నారు గ్రామస్తులు నిత్యం ఇంధనం సమకూర్చి ఈ పవిత్ర జ్యోతిని కొనసాగిస్తూ రావడం ఒక అరుదైన సామూహిక ఆధ్యాత్మిక సేవగా గుర్తించబడింది. శతాబ్దాలుగా కొనసాగుతున్న ఈ విశిష్ట అఖండ జ్యోతి పరంపరను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రత్యేక రికార్డుగా గుర్తించింది ఈ సందర్భంగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ చింతపట్ల వేంకటా చారి డాక్టర్ టి.వి.అశోక్ కుమార్ తిరునగరి చేతుల మీదుగా ఆలయ ప్రతినిధులకు ప్రత్యేక గుర్తింపు సర్టిఫికేట్ సగర్వంగా ప్రదానం చేశారు ఈ గుర్తింపు గంభీరావుపేట గ్రామ ఆధ్యాత్మిక వైభవాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత వెలుగులోకి తీసుకురానుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# హెల్మెంట్ ధరించకుంటే!.. గ్రామంలోనికి ప్రవేశం లేదు

-నేను హెల్మెంట్ ధరించి ప్రయాణిస్తున్నాను, మరి మీరు ?

-గాజులగట్టు గ్రామంలో వినూత్న రీతిలో హెల్మెట్ ప్రదర్శన

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం ఏప్రిల్ 02. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)






మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని గాజుల గట్టు గ్రామంలో, మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, ప్రతి గ్రామంలో 100% హెల్మెట్లు ధరించే విధంగా గ్రామంలోని ప్రధాన కూడల్లలో సీసీటీవీ కెమెరాలు, గాంజారహిత గ్రామాలుగా రూపుదిద్దుకునే దిశగా చేపట్టిన కార్యక్రమంలో మొదటి విడతగా, గూడూరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో, హెల్మెట్ ధరించకుంటే మా గ్రామంలోనికి ప్రవేశం లేదు?. అనే ఫ్లెక్సీ ని, గ్రామంలోని గ్రామ పంచాయతీ చౌరస్తాలో ఏర్పాటు చేశారు. ఈ వినూత్న ప్రదర్శన గ్రామస్తుల అందరి సమక్షంలో నిర్వహించారు. తథానంతరం గూడూరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్లను ధరించడం సురక్షితం అంటూ... గ్రామంలోని కొంతమంది యువకుల చేత నేను హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్నాను. మరి మీరు? అంటూ.. వాహనదారులు అందరూ హెల్మెట్లను ధరించండి! సురక్షితముగా ఇంటికి చేరండని స్లొగన్స్ ను గ్రామస్తుల అందరి చేత ఉచ్చరింపజేస్తూ.. ఇతరులకు ఆలోచన కలిగించే విధంగా వినూత్న ప్రదర్శన ద్వారా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గూడూరు సబ్ ఇన్స్పెక్టర్ బి. గిరిధర్ రెడ్డి, గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

-రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుంది

-54వ డివిజన్ వార్డు సభలో డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02,(తెలంగాణ పత్రిక)





రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మహిళలకు పెద్దపీట వేస్తున్నారని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్ అన్నారు. గురువారం 54వ డివిజన్ లో వార్డు ఆఫీసర్ పవన్ కుమార్ వార్డు సభ ఏర్పాటు చేశారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక సంబంధించిన సందేశాన్ని ప్రజలకు వినిపించారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక సమర్థవంతంగా కార్పొరేషన్ లోని 60 డివిజన్లో విజయవంతంగా నడుస్తోందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా డివిజన్లోని ఆయా వార్డులో నెలకొన్న విద్యుత్తు దీపాలు, డ్రైనేజీ, రోడ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా చెత్తను రోడ్లపై పడేయకుండా మున్సిపల్ కార్పొరేషన్ నుండి చెత్త వాహనాలు దినం తప్పి దినం వార్డులో వస్తున్నాయని, వాటిలో చెత్తను వేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుంది అనడానికి తానే నిదర్శనమని పేర్కొన్నారు.నగర పాలక సంస్థ ఏర్పాటైన తర్వాత మొట్టమొదటి డిప్యూటీ మేయర్ పదవి మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మహిళకే కేటాయించడం ఆనందదాయకంగా ఉందన్నారు. అందుకు ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు కు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పథకాలను అర్హులైన వారికి అందజేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇప్పటికే 54వ డివిజన్లో సైతం ఇందిరమ్మ ఇల్లు, గృహ జ్యోతి, రైతు భరోసా, చేయూత పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి పథకాలు అర్హులైన వారికి చేరుతున్నాయన్నారు.అంతే కాకుండా ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న రేషన్ కార్డులు సైతం కాంగ్రెస్ ప్రభుత్వం లోనే అందించడం జరిగిందని, సన్న బియ్యం అందించి పేదల ఆకలి తీరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అనంతరం ప్రజల నుండి వినదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఈవో సరోజన, విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ ఆయుబ్ ఖాన్, లైన్మెన్ ప్రశాంత్, వార్డ్ ఇన్చార్జి గుంట మల్లేష్, టి పి సి సి సోషల్ మీడియా మంచిర్యాల మండల కోఆర్డినేటర్ శ్రీరాముల తిరుపతి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలను కొనసాగించాలి

-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02,(తెలంగాణ పత్రిక)



మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 317వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, బి. సి. సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తురుష్క సైనికులకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేశారని, రాజ్యాధికార సాధనపై ప్రజలలో చైతన్యం కలిగించారని, బానిస ప్రజల సంక్షేమం కోసం పోరాడారని తెలిపారు. మహనీయుల చరిత్ర పాఠ్యాంశాల్లో చేర్చడం ద్వారా భావితరాలకు అందించవచ్చని తెలిపారు. ప్రభుత్వం మహనీయుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా శాఖల అధికారులు, బి సి సమాజ్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఎన్. శ్రీనివాస్, బి. సి. సంఘాల ప్రతినిధి కె.లచ్చన్న, గౌడ సంఘం రాష్ట్ర ప్రతినిధి ముఖేష్ గౌడ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు, సమస్యలపై గ్రామ సభలో వినతి



ముధోల్:02ఏప్రిల్(తెలంగాణ పత్రిక)

గ్రామంలో పేరుకుపోయిన సమస్యలు, అభివృద్ధి పనులను సత్వరమే పరిష్కరించాలని గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలో మాజీ ఎంపీటీసీ దేవోజీ భూమేష్ వినతి పత్రాన్ని ప్రత్యేక అధికారి శ్రీలత, సర్పంచ్ షబానా కు అందజేశారు. ఈ సందర్భంగా నిలిచిపోయిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను ప్రారంభించాలన్నారు. నూతన తహసిల్దార్ భవనం నిర్మాణం పనులను చేపట్టాలని కోరారు. మహిళ సంఘాల భవనాలు, అంగన్వాడి నూతన భవనాలను నిర్మించాలని పేర్కొన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను సంవత్సరానికి 500 మంజూరు చేసే విధంగా చూడాలన్నారు.ముధోల్ పైలట్ ప్రాజెక్టు కింద ఇంటిగ్రేటెడ్ విద్యాలయాన్ని నిర్మిస్తే విద్యార్థులకు నాణ్యమైన విద్యను పొందుతారన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ నిర్మించి, చెరువుల మరమ్మతులపై నిధులను కేటాయించాలన్నారు. పై అభివృద్ధి పనుల పైన అధికారులు తీర్మానాలు చేపట్టి ప్రభుత్వానికి నివేదించాలని వినతిపత్రంలో కోరారు.

## పారాక్వాట్ గడ్డిమందు నిషేధం

-ఉల్లంఘించిన డీలర్లపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయి

-గూడూరు వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్

పెద్ద గూడూరు/కొత్తగూడ/గంగారంఏప్రిల్02. (తెలంగాణ పత్రిక)



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో ని రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో, తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పారాక్వాట్ గడ్డి మందు పై నిషేధం విధించిన విషయాన్ని, స్థానిక గూడూరు మండలం లోని ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ షాపుల డీలర్లకు, గూడూరు మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు. ఈ నిషేధం 31 మార్చి 2026 నుండి అమల్లోకి వచ్చినదని, పారాక్వాట్ అధిక విషతత్వం కలిగిన రసాయనం కావున ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. రైతులు అలాగే వ్యవసాయ కార్మికుల ఆరోగ్య భద్రత దృష్ట్యా ఈ చర్యలు చేపట్టారని తెలిపారు. నిషేధ కాలంలో విక్రయం, నిల్వ, వినియోగం పూర్తిగా నిషేధించబడినదని, డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా పాటించవలెనని, ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. రైతులు సురక్షిత ప్రత్యామ్నాయ కలుపు నివారణ పద్ధతులను అనుసరించవలెనని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండలం డీలర్ లు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వ పథకాల అమలు

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02,(తెలంగాణ పత్రిక)

ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రభుత్వం గురువారం రోజు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన గ్రామ సభ/వార్డు సభల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సుచరిత, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ లతో కలిసి హాజరై 99 రోజుల కార్యచరణ ప్రణాళిక సంబంధిత రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని అధికారుల ద్వారా చదివి వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అర్హులైన లబ్ధిదారులకు ఫలాలు అందించే విధంగా కృషి చేస్తుందని తెలిపారు. జిల్లాలోని 306 గ్రామపంచాయతీలలో గ్రామసభలు జరిగాయని, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులు, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులు, మందమర్రి మున్సిపల్ పరిధిలోని 24 వార్డులు, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 15 వార్డులు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ లలో వార్డు సభలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించి చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, ఇందు కొరకు ప్రభుత్వం 13వేల కోట్ల రూపాయల ఖర్చు చేసిందని తెలిపారు. ఈ నెలలో 3 నెలల రేషన్ బియ్యం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం కల్పించి రాష్ట్రమంతట మహిళలు ఉచితంగా ప్రయాణించేలా అవకాశం కల్పించడం జరిగిందని, తద్వారా ఇప్పటి వరకు 10 వేలకోట్ల రూపాయలు మహిళలకు ఆదా అయ్యాయని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి కొరకు వడ్డీలేని రుణాలు కల్పించి వివిధ వ్యాపార రంగాలలో ప్రోత్సహించడం జరుగుతుందని, రుణం పొందిన సంఘాల సభ్యులు సకాలంలో తిరిగి చెల్లించి మళ్లీ రుణం పొందవచ్చని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాల మహిళలకు భాగస్వామ్యం కల్పించడం జరిగిందని, విద్యార్థుల ఏకరూప దుస్తులు తయారుచేసే అవకాశం కల్పించడం జరిగింది తెలిపారు. రైతులకు 2 లక్షల లోపు రుణమాఫీ కల్పించి రైతు భరోసా పథకం ద్వారా సంవత్సరానికి ఎకరానికి 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలను కుటుంబ పెద్దగా గుర్తించి గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నట్లయితే పరిశీలించి పథకం వర్తింపజేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2 లక్షల మంది నూతన లబ్ధిదారులకు పింఛన్లు అందించడం జరుగుతుందని, ఇందులో భాగంగా జిల్లాలోని దాదాపు 6 వేల నుండి 7 వేలమంది లబ్ధిదారులకు పింఛన్లు అందుతాయని, దివ్యాంగుల పింఛన్ల మంజూరులో దివ్యాంగత్వ పరీక్షల ధ్రువపత్రం ఆధారంగా అర్హులైన వారికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు పొందిన లబ్ధిదారులు నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకునేలా అవగాహన కల్పించడం జరుగుతుందని, దాదాపు 3 వేల ఇండ్లు స్లాబ్ స్థాయికి చేరుకున్నాయని, 300 ఇండ్లు పూర్తి చేయబడి బిల్లులు మంజూరు చేయడం జరిగిందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని తెలిపారు. విద్యారంగాన్ని బలోపేతం చేసే చర్యలలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలలో అల్పాహార పథకం కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్మీడియట్ వరకు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల దివ్యాంగులకు మోటారు సైకిళ్ళు అందించేందుకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. భూసారాన్నిబట్టి పంట మార్పిడి విధానాన్ని అమలుచేసి ఆర్థికంగా లబ్ధి పొందే విధంగా రైతులకు అవగాహన కల్పించి ఆయిల్ పామ్, కూరగాయలు, ఉద్యానవన పంటల సాగుపై వివరించడం జరుగుతుందని తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనుల నిర్వహణ, పారిశుద్ధ్య అమలు, త్రాగునీటి సరఫరా అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టడం ద్వారా సీజనల్, అంటు వ్యాధులను నియంత్రించి ప్రజల ఆరోగ్య ప్రమాణాలను పెంపొందించవచ్చని తెలిపారు. వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్యలు లేకుండా చెన్నూర్ ప్రాంతంలో బోర్ వెల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు కుటుంబ భీమా అమలు చేసే ఆలోచనలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు తమ అనుభవాలు, అభిప్రాయాలను వెల్లడించారు. వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలను ప్రజలు గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీఅభయాంజనేయ ఆలయం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**-ముఖ్య అతిథులుగా హాజరైన పోచారం కాసుల.**

పోతంగల్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2 .

పోతంగల్ మండల కేంద్రంలోని పాత పోతంగల్ లో శ్రీఅభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ హాజరై నూతన విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు . ఈ కార్యక్రమం సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.....హనుమాన్ జయంతి పురస్కరించుకొని ఆలయంలోని నూతన విగ్రహాలను ప్రాణ ప్రతిష్ట చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు .భక్తులకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆయన హనుమాన్ స్వామిని కోరారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తుల కొరకు కోటగిరి శ్రీ బాలాజీ రైస్ మిల్ యాజమాన్యం సుబ్బారావు దంపతులు ఏర్పాటు చేసి భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు. హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ బాలాజీ రైస్ మిల్ యాజమాన్యం దంపతులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కల్లూరి సంధ్యా హన్మండ్లు ఆలయ కమిటీ నిర్వాహకులు వివిధ గ్రామాల సర్పంచులు మండల ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ సభలు..ప్రజా సమస్యలకు పరిష్కార వేదికలు





**-మండల స్పెషల్ ఆఫీసర్ సోలోమన్ రాజ్**

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 2 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలో 26 గ్రామపంచాయతీలలో గురువారం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ సభను అధికారులు, గ్రామ ప్రజలతో కలిసి ఘనంగా నిర్వహించారు. మండల స్పెషల్ ఆఫీసర్ సోలోమన్ రాజ్ 26 గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్లు నియమించి, గ్రామసభ నిర్వహణ సజావు జరిగేందుకు ఏర్పాట్లు చేశారు. రెడ్డిపల్లి గ్రామంలో జరిగిన గ్రామ సభలో మండల స్పెషల్ ఆఫీసర్ సోలోమన్ రాజ్,మండల తహసీల్దార్ రాజమల్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీణవంక, కనపర్తి, బొంతుపల్లి, నర్సింగాపూర్, బొంతుపల్లి, పోతిరెడ్డిపల్లి, హిమ్మత్ నగర్ గ్రామాల్లో గ్రామ ప్రజల సహకారంతో ప్రభుత్వం తలపెట్టిన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల యాక్షన్ ప్లాన్ ను అధికారుల సమన్వయంతో గ్రామ సభల నిర్వహణ ఉత్సాహంగా జరిగింది. ప్రతి గ్రామంలో గ్రామ సభలో స్పెషల్ ఆఫీసర్లు అధ్యక్షత వహించగా, మొదటగా గ్రామసభలు తెలంగాణ గీతాన్ని ఆలపించి సభను ఆరంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి గ్రామ సభలకు పంపించిన సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం 6 గ్యారంటీలలో అమలైన పథకాలను వివరిస్తూ, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, గ్యాస్ సబ్సిడీ, ఇతర ప్రభుత్వ పథకాలను సభ ముఖంగా వివరిస్తూ, ప్రతి శాఖకు సంబంధించిన ప్రజెంటేషన్ గ్రామసభలో సంబంధిత అధికారులు నివేదించారు. గ్రామంలోని సమస్యలు, అభివృద్ధి పనులపై నివేదిక సభాముఖంగా వివరించారు. గ్రామంలోని ప్రతి సమస్యను క్షుణ్ణంగా గ్రామ సభలో చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు జరిగిన ప్రగతి ప్రణాళికను గ్రామ కార్యదర్శులు సవివరంగా వివరించారు. ఈ గ్రామ సభలలో గ్రామ సర్పంచులు కర్ర విజయ- భగవాన్ రెడ్డి, ఉప సర్పంచ్ ఉయ్యాల రాణి- రాజు, దాసారపు సరోజన - రాజేంద్రప్రసాద్, ఉప సర్పంచ్ తాళ్లపల్లి మహేందర్, మహకళ ఉమ-శ్యాంసుందర్ రెడ్డి , మండల కుమారస్వామి, బావు సంపత్, ఉప సర్పంచ్ నర్సింహా రెడ్డి స్పెషల్ ఆఫీసర్లు ఎంపీడీవో శ్రీధర్, ఎంపీ ఓ సురేంద్ర కుమార్, పి ఆర్ ఏ ఈ లోహిత్ రెడ్డి, ఎంఈఓ శోభారాణి, టెక్నికల్ అసిస్టెంట్ సుమలత, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్యామల దేవి,వీణవంక పశువైద్యాధికారి శ్రీకాంత్, 26 గ్రామాల కార్యదర్శులు, పంచాయతీ పాలకవర్గం,అంగన్వాడి టీచర్లు, ఐకెపి సిబ్బంది, ఆశ వర్కర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో భక్తిశ్రద్ధలతో

# హనుమాన్ జయంతి వేడుకలు





జగిత్యాల, ఏప్రిల్ 2, (తెలంగాణ పత్రిక ):

హనుమాన్ జయంతి సందర్భంగా జగిత్యాల పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సేవ సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 5:30 గంటలకు ఆంజనేయ స్వామికి ఫల పంచామృత రసాభిషేకం చేసి, అనంతరం విశేష పూజలను వైభవంగా జరిపారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదం అందజేశారు. మధ్యాహ్నం నిర్వహించిన అన్నప్రసాద వితరణలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "జై హనుమాన్" నినాదాలతో దేవాలయ ప్రాంగణం మార్మోగింది. ఆలయాన్ని పూలతో సుందరంగా అలంకరించగా, భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఆలయ నిర్మాణ దాతలు సాంబారి సుధాకర్, పద్మలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్, ఉపాధ్యక్షులు భోగరాజు కుమార్, కార్యదర్శి రాజేందర్, సహాయ కార్యదర్శి మహేష్, కోశాధికారి ప్రభాకర్, డైరెక్టర్లు జమున, శబరి, నరేష్, శంకర్, సందీప్, కళావతి పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై గ్రామ సభ



ముధోల్:02ఏప్రిల్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై అధికారులు గ్రామ సభను నిర్వహించారు. గ్రామ సభను ప్రారంభించే ముందు తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రత్యేక అధికారి శ్రీలత ఆధ్వర్యంలో 99 రోజుల పనుల కార్యచరణ పై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. రైతు భరోసా, మహాలక్ష్మి పథకం, కళ్యాణ లక్ష్మి, పింఛన్లు అందజేత ప్రభుత్వం పేద ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధి పనులపై అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను ఆయా శాఖల అధికారులు సత్వరమే పరిష్కరించడానికి ముందున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అధికారులు అవగాహన కల్పించారు. అనంతరం పలు సమస్యలపై ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షబానా ఏజాజోద్దీన్, ఎస్సై బిట్ల పెర్సిస్, విద్యుత్ శాఖ ఏఈ శ్రీకాంత్,ఉప సర్పంచ్ కోరి లావణ్య -సాయి,గ్రామపంచాయతీ ఈవో అన్వర్ అలీ, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు ,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే మా ధ్యేయం



రాజేంద్రనగర్ ప్రతినిధి ఏప్రిల్ 02 తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం చౌదర్ గూడా గ్రామంలో గురువారం నాడు గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ డిప్యూటీ తహసిల్దార్ వాణి పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పథకాలు లబ్ధిదారుల ఎంపిక గ్రామస్తుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందడంలో ఇబ్బందులు ఉంటే వాటిని ఎలా సరి చేయాలో తెలిపారు .కార్యక్రమంలో పాల్గొన్న చౌదరిగుడ గ్రామ సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపడుతున్న సంక్షేమ పథకాలను గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామని తెలిపారు. గ్రామ ఉప సర్పంచ్ సంత పూరి ప్రేమ్ రాజ్ మాట్లాడుతూ మేం పాలకులం కాదు సేవకులం అనే భావనతో శ్రమిస్తున్నాం ప్రభుత్వ పథకాలు అంటే కాగితాలు కాదు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తేవాలన్నదే మా సంకల్పం అని అన్నారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి, గ్రామంలో ఉన్న సమస్యల నిమిత్తం గ్రామస్తులు చర్చించారు. ఈ కార్యక్రమంలో చౌదరిగుడ సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# జ్యోతిరావు పూలే భవన్లో ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు



**మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 2:(తెలంగాణ పత్రిక):-**

మిర్యాలగూడ పట్టణంలో జ్యోతిరావు పూలే భవన్ బీసీ భవన్ లో బోయపల్లి రవీందర్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలోసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిస్తూ భవిష్యత్ తరాలకు తెలియజేస్తామని, బహుజనులకు రాజ్యాధికారం కావాలన్న సంకల్పంతో నాయకులందరూ పోరాడుతామని తెలియజేస్తున్నాము ఇట్టి కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు దాసరాజు జయరాజు, చేగొండి మురళి యాదవ్, సామాజికవేత్త డాక్టర్ రాజు, పిల్లల మర్రి రవికుమార్,, రాపోలు సత్యన్నారాయణ, సత్య ప్రకాష్ నాయుడు మరియు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బాల్నేపల్లి గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

**-6గ్యారంటీలు ప్రజలకు క్షేత్రస్థాయిలో అందుతున్నాయా లేదా గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే**





**మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 2:(తెలంగాణ పత్రిక)**

అడవిదేవులపల్లి మండలం బాల్నేపల్లిలో 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న అమలు చేస్తున్న 6 గ్యారంటీల్లో ప్రజలకు క్షేత్రస్థాయిలో అందుతున్నాయా లేదా అని ఎమ్మెల్యే బిఎల్ఆర్ గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఇంకేమైనా సమస్యలున్నాయా అని స్వయంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పర్యటించి గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలు తీవ్రంగా ఎదుర్కుంటున్న సమస్య భూ సమస్య అట్టి సమస్యను ఎంజైమెంట్ సర్వే ద్వారా త్వరలో పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. మరియు మండల ప్రజల చిరకాల వాంఛ దున్నపోతులగండి లిఫ్ట్ ఇరిగేషన్ ను కూడా మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి ప్రత్యేక బడ్జెట్ కేటాయించడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో మండల అధికారులు గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్కంపేటను మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దుతాం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి




**ఆత్మకూర్: ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక):**

ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ ముద్దం సాంబయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో గ్రామ ప్రజల సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామసభల ద్వారా గ్రామాల సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కే. జయశంకర్ స్వస్థలమైన అక్కంపేటను మోడల్ విలేజ్‌గా అభివృద్ధి చేస్తామని తెలిపారు. గ్రామానికి రూ.15 కోట్లకు పైగా సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పారు.మహిళల ఆర్థికాభివృద్ధికి ఇందిరా పరకాల మహిళా డైరీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, గృహ జ్యోతి, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలతో పాటు కొత్తగా ఐదు ప్రతిష్టాత్మక పథకాలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధిని వేగవంతం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హనుమాన్ మాల స్వాములకు పండ్లు,మజ్జిగ పంపిణీ చేసిన ముస్లిం సోదరులు





**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2**

రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండల కేంద్రంలో మతసామరస్యానికి నిదర్శనంగా నిలిచే విశిష్ట ఘటన చోటుచేసుకుంది. హనుమాన్ మాల ధరించిన స్వాములకు స్థానిక ముస్లిం సోదరులు భక్తి భావంతో పండ్లు మజ్జిగ పంపిణీ చేసి సోదరభావాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా గ్రామంలోని ముస్లిం యువకులు కలిసి స్వాములకు సేవలు అందించారు ఉపవాస దీక్షలో ఉన్న స్వాములకు అరటిపండ్లు, కమలాలు వంటి పండ్లతో పాటు చల్లని మజ్జిగ అందజేసి వారి అలసటను తగ్గించే ప్రయత్నం చేశారు కార్యక్రమం ఎంతో స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ "మతం వేరు అయినా మనసు ఒక్కటే" అనే భావనను ఇలాంటి సేవా కార్యక్రమాలు బలపరుస్తాయని అన్నారు. గంభీరావుపేటలో ఎన్నో సంవత్సరాలుగా హిందూ-ముస్లిం సోదరభావం కొనసాగుతుండటం గర్వకారణమని తెలిపారు స్వాములు మాట్లాడుతూ ముస్లిం సోదరుల సేవా భావాన్ని ప్రశంసించారు. తమకు ఇచ్చిన ఆతిథ్యం మరచిపోలేనిదని, ఈ సంఘటన మానవత్వానికి మంచి ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు యువకులు పాల్గొని మతసౌహార్దాన్ని ప్రతిబింబించారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని గ్రామస్తులు ఆకాంక్షించారు గంభీరావుపేటలో జరిగిన ఈ సంఘటన మానవత్వం, పరస్పర గౌరవం, స్నేహభావానికి చిహ్నంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, మహమ్మద్ ఆమెర్, అర్మాన్, అహ్మద్, అజీమ్, అదీబ్, జావెద్, సుఫియాన్, ముదసిర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై గ్రామసభ

**వెల్దుర్తిమండల ప్రతినిధి, ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక):**

వెల్దుర్తి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికపై గ్రామపంచాయతీ పాలకవర్గ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలందరి భాగస్వామ్యంతో గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభలను గురువారం సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లో స్పెషల్ అధికారులు గ్రామ పంచాయతీల సెక్రటరీలు అందుబాటులో ఉన్న బడ్జెట్ వివరాలు గ్రామ ప్రజలకు వివరించారు. ప్రజా పాలన ప్రభుత్వం ప్రజలకు మరింత మేలు చేయడం కోసం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో ప్రజల సమస్యలు నేరుగా వినడం వాటిని త్వరగా పరిష్కరించడం అభివృద్ధి కార్యక్రమాలను చేయడం లక్ష్యంగా గ్రామసభలు నిర్వహిస్తున్నామని అన్నారు. గ్రామంలోని సమస్యలు అభివృద్ధి అవసరాలను క్షేత్రస్థాయిలో నమోదు చేయించి సకాలంలో పరిష్కారం కోసం ప్రయత్నాలు చేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ప్రజా సమస్యల పరిష్కారమే మా ప్రభుత్వ ప్రధాన లక్షణం అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. దేశంలోనే ప్రత్యేకంగా సన్నబియ్యం పంపిణీ చేపట్టి పాఠశాలల నుంచి కళాశాల వరకు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తామని చెప్పారు. 99 రోజుల ప్రణాళిక ద్వారా గ్రామంలో మౌలిక వసతులు సేవల పరంగా గణనీయమైన మార్పులు వచ్చాయని పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చిన వివిధ సమస్యల అర్జీలను స్పెషలా అధికారులు తీసుకొని నోటిపై చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి సర్పంచ్ దండం ఆదర్శ్, మండల ప్రత్యేక అధికారి రాకేష్ , డాక్టర్ శిరీష, ఏ ఈ పెంటయ్య నాయక్ వెల్దుర్తి గ్రామపంచాయతీ కార్యదర్శి బలరాం రెడ్డి, ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్, గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రజలు ఉన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామ సభ నిర్వహణ

**ఇల్లంతకుంట ఏప్రిల్ 2 తెలంగాణ పత్రిక**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. స్థానిక రైతు వేదికలో సర్పంచ్ ఎం. రాజు మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గ్రామ ప్రజలు భారీగా హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమానికి జిల్లా స్పెషల్ ఆఫీసర్ పరిమళ దేవి, మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ హాజరై ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు వాటి అమలు విధానంపై అధికారులు గ్రామస్థులకు వివరించారు.గ్రామ సభలో పింఛన్లు, రేషన్ కార్డులు, ఇండ్ల పథకాలు, రైతు సమస్యలు వంటి పెండింగ్ దరఖాస్తులను ప్రజలు సమర్పించారు. అలాగే గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. భూమి సమస్యలు, పాస్‌బుక్‌లు, సర్వే అంశాలపై కూడా ప్రజలు తమ వినతులు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని, ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని పరిశీలించి తక్షణ పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎం. రాజు మాట్లాడుతూ, మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో ఇల్లంతకుంట గ్రామ పంచాయతీకి కేటాయించిన నిధులతో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సదుపాయాలు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామాభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూగు నాగరాజ్ శర్మ, వార్డు సభ్యులు దయ్యాల శ్రీలత-మహేష్, రేగుల కార్తీక్, ఎర్రోజు దీపిక-రవితేజ, మామిడి సుశీల, మామిడి శ్రీనివాస్, చేరాల వంశీకృష్ణ, రాకం సుమన్, కొట్టే ప్రమీల-వెంకటి, అంతటి శ్రీకాంత్ గౌడ్, కునబోయిన ఎల్లవ్వ-దేవయ్య, కునబోయిన రఘు, జీపీవో కవిత, కార్యదర్శి చంద్రశేఖర్, మండల అధికారులు, రెవెన్యూ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళలు , పాల్గొన్నారు.




# కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధికి పెద్దపీట

## ఆత్మకూరులో దిగ్విజయంగా ప్రజాపాలన కార్యక్రమం

**- జిల్లా అడిషనల్ కలెక్టర్ రవి**
**- సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు**

**ఆత్మకూరు, ఏప్రిల్ 02, (తెలంగాణ పత్రిక):**

ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమానికి గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు అధ్యక్షతన దిగ్విజయంగా కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుని, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలు చేరేలా చర్యలు తీసుకుంటోందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ రవి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం ద్వారా గ్రామస్థుల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.ఆడివో నారాయణ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం గ్రామస్థులకు ప్రభుత్వంతో నేరుగా మాట్లాడే మంచి వేదికగా నిలుస్తుందని తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటిని అధికారులు తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు తెలుసుకుని సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్వేత, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

ఎలిగేడు, ఏప్రిల్02, (తెలంగాణ పత్రిక)

ఎలిగేడు మండలంలోని 12 గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఆయా గ్రామాల సర్పంచ్ల అధ్యక్షతన గురువారం రోజున గ్రామసభ నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ముప్పిరితోట గ్రామంలో గురువారం రోజున సర్పంచ్ శైలజ వెంకటరామిరెడ్డి స్పెషల్ ఆఫీసర్ ఎంపిఓ కిరణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మొదటగా రాష్ట్ర గీతాన్ని ఆలపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సందేశాన్ని చదివి గ్రామ ప్రజలకు వినిపించడం జరిగినది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గ్రామ ప్రజలకు ఒక్కొక్కటిగా చదివి రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, సన్న రకం వడ్లకు బోనస్, గృహ జ్యోతి, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డులు జారీ వంటి ప్రభుత్వ పథకాలను ఒక్కొక్కటిగా వివరించడం జరిగినది. సర్పంచ్ శైలజ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ మన ప్రభుత్వం



ఏర్పాటైన నుండి ఇప్పటివరకు ముప్పిరితోట గ్రామానికి వచ్చిన నిధులను వివరిస్తూ మొదటిగా రైతు రుణమాఫీ 288 మందికి గాను 2,00,32272/- రూపాయలు రాగా, సన్నబట్ల బోనస్ 288 రైతులకు 10476200/- రూపాయలు, రైతు భరోసా 804 రైతులకు 8721470/- , రైతు బీమా 9 మంది రైతులకు గాను 45000000/- రూపాయలు వచ్చాయని, అలాగే రేషన్ కార్డుల సంఖ్య 804 గాను 119/- కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల సంఖ్య 602 గాను మొదటి విడతగా 21 మందికి మంజూరు చేయడం జరిగిందని, అలాగే గృహ జ్యోతి 571 కలెక్షన్లకు గాను 498 కలెక్షన్లకు గృహ జ్యోతి వంటి పథకాలను అందించడమే



కాకుండా గ్రామ అభివృద్ధి, పారిశుద్ధం, తాగునీటి సరఫరా, ఆరోగ్య సేవలు, సిసి రోడ్లు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ సర్పంచ్ శైలజ, ఉపసర్పంచ్ రాయమల్లు, ఎంపీ ఓ కిరణ్ కుమార్, కార్యదర్శి శిరీష, కారోబార్ రమేష్, స్కూల్ హెడ్మాస్టర్ సంపత్, జేఎల్ఎం రాజేందర్, ఏఎన్ఎం లత, అంగన్వాడి టీచర్లు పుష్పలత, పద్మ, ఫీల్డ్ ఆఫీసర్ సంపత్, ఆశాలు, వివోలు, గ్రామపంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి







-అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు.
-జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్, 2

జిల్లాలో భూసంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, భూభారతి కింద పెండింగ్లో ఉన్న దరఖాస్తులన్నింటినీ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి పెండింగ్ దరఖాస్తులపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో సుదూర ప్రాంతాల నుంచి భూ సమస్యలపై అధిక సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్నాయని, వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంచి ప్రతి సమస్యను ప్రాధాన్యంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను బీఎల్ఓల వారీగా, మండలాల వారీగా విభజించి సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని, ప్రతి బీఎల్ఓకు లక్ష్యాలను నిర్దేశించి సమయానికి పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జనగణనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి, తహసీల్దారుల ఐడీ క్రియేషన్ను వేగవంతం చేయాలని, జనగణన పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించాలని సూచించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై వస్తున్న ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకుని, ఇసుక రీచ్ల నిర్వహణపై తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక రీచ్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, ఇప్పటి వరకు నమోదు చేసిన కేసుల వివరాలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో అభివృద్ధి పనులకు సంబంధించి భూసేకరణ పురోగతి, పెండింగ్ కోర్టు కేసులపై కూడా సమగ్ర సమాచారం కోరారు. వచ్చే వారంలో జిల్లాలోని అందరు తహసీల్దారులతో భూభారతి, ప్రజావాణి దరఖాస్తులు, ఎస్ఐఆర్ మ్యాపింగ్, జనగణన, భూసేకరణ తదితర అంశాలపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. ఇందుకు అవసరమైన పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సిపిఓ సంజీవరావు, ఎన్నికల సూపరిండెంట్ రంగ ప్రసాద్, ఈ సెక్షన్ సూపరిండెంట్ స్వర్ణలత, ఏడి మైన్స్ దినేష్, భూసేకరణ అధికారి యాసిన్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి : స్పెషల్ ఆఫీసర్ సతీష్ యాదవ్

కామారెడ్డి, ఏప్రిల్2,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం కామారెడ్డి జిల్లాసదాశివనగర్ మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామ సభలు పకడ్బందీగా నిర్వహించారు. సురేందర్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో మండల స్పెషల్ ఆఫీసర్ సతీష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో గ్రామా సభలకు గ్రామానికి ఓ ప్రత్యేక అధికారిని నియమించారని అన్నారు.మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సలహాలు సూచనలు చేశామన్నారు. గ్రామ సభల్లో గ్రామస్తుల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా స్థానిక అభివృద్ధి, పారదర్శకత సాధ్యమవుతుందని మండలంలోని ప్రతి గ్రామంలో పకడ్బందీ ప్రణాళిక అమలు చేశారు. గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు రైతులు తప్పనిసరిగా పాల్గొన్నారు. ఈ గ్రామా సభలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల పేర్లను




గ్రామంలో చది వివినిపించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డు,సన్న బియ్యం సరఫరా,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్ ఉచిత బస్సు ప్రయాణం, వంటి వివిధ పథకాల లబ్ధిదారుల వారు పొందుతున్న లబ్ధి గురించి మాట్లాడించారు. జూన్ 2 నుంచి ప్రారంభించే, ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు అల్పాహార కార్యక్రమంతోపాటు పాలు లేదా రాగి జావా అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అలాగే ఇంటర్మీడియేట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, గ్రామ సర్పంచులు, గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు ఉన్నారు.

# బోర్ వేసింది ప్రభుత్వం.. జోరుగా వాడుకునేది ఒక్కరే... వల్బాపూర్ లో వింత పరిస్థితి..

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 2 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం వల్బాపూర్ గ్రామంలో ప్రభుత్వ నిధులతో వేసిన బోరును ఒకే వ్యక్తి వాడుకోవడం చర్చనీయంగా మారింది. ప్రభుత్వం గ్రామంలో నీటి ఎద్దడిని గమనించి, వేసవి తాపాన్ని పసిగట్టి, గ్రామ ప్రజలు తాగు నీటికి ఇబ్బంది పడవద్దని, వేల రూపాయలు వెచ్చించి, హ్యాండ్ బోర్న్ వేయిస్తే, తన సొంత బోరు వలె, మోటార్ ఫిట్ చేసి వాడుకోవడం ఏంటని, గ్రామస్తులు వాడవాడనా చర్చించుకుంటున్నారు. ఇంతటి సాంకేతిక విప్లవం పెరిగిన రోజుల్లో, అధికారుల పారదర్శక పాలనలో సహితం అధికారుల, గ్రామ ప్రజల కనులు కట్టి, ప్రభుత్వ బోరు నుండి త్రాగునీటిని వాడుకోవడం మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆలోచించాల్సిన విషయం అని గ్రామస్తులు వాపోతున్నారు. మండల వ్యాప్తంగా త్రాగునీటి బోర్లను కొందరు వ్యక్తి తమ స్వార్థానికి తీసివేయడం, లేక తన అవసరాలకు ఇష్టానుసారంగా వాడుకోవడం జరుగుతుందని, జిల్లా, మండల, గ్రామ అధికారులు వెంటనే మేల్కొని, ప్రభుత్వ బోరును సొంతనికి వాడుకుంటున్న వారిపై,వాల్టా చట్టాన్ని అనుసరిస్తూ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# అగ్రహారం జోడాంజనేయ స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్



వేములవాడ, ఏప్రిల్, 02, తెలంగాణ పత్రిక.

వేములవాడ మండలం అగ్రహారం లోని శ్రీ జోడాంజనేయ స్వామి దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ దర్శించుకున్నారు. గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాన్ని దర్శించుకునేందుకు జిల్లా కలెక్టర్ విచ్చేయగా ఆలయ ఇంచార్జి ఈఓ వెంకన్న, అర్చకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం'

-రైతులకు ఇబ్బంది కలగొద్దు



కామారెడ్డి, ఏప్రిల్2,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

కామారెడ్డి జిల్లాసదాశివనగర్ మండల కేంద్రంలోని ఉత్తునూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో వజ్జపల్లి తండాలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ సంధ్య-విజయ్ కుమార్,మార్కెట్ కమిటీ చైర్మెన్ సంగ్యనాయక్, మానిటీరింగ్ ఆఫీసర్ సురేష్ తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల అరుగాలం శ్రమించి పండించిన వరి పంటల కొరకు కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గ్రామాల్లో దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతులు మధ్యవర్తులను ఆశ్రయించి నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం మద్దతు ధర పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీఈఓ నైమోద్దీన్, ఏఈఓ ప్రణిత,ఉప సర్పంచ్ రవీందర్, నాయకులు గంగారాం, సురేందర్, చంద్రు, అనిల్, దేవిసింగ్, దూమ, రవీందర్, శ్రీచంద్, లాల్ సింగ్, సంతోష్, మోతీరామ్, భాభ్య, సంఘ సిబ్బంది శివాజీ, రఘు, కిరన్, దేవీసింగ్, నరేష్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై గ్రామసభ




ముధోల్:02ఏప్రిల్(తెలంగాణ పత్రిక)

ప్రజా సమస్యల పైన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై మండలంలోని అష్ట గ్రామంలో సర్పంచ్ రావుల లావణ్య - శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం గ్రామపంచాయతీ లో గ్రామ సభను చేపట్టారు. ముందుగా తెలంగాణ జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పైన చదివి వినిపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలను మహిళల ఉచిత బస్సు సౌకర్యం, గృహ జ్యోతి, ఇందిర ఇండ్లు, రైతు భరోసా సిలిండర్ రైతు బీమా రేషన్ కార్డు అనేక పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించుకుంటూ గ్రామ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి గంగాధర్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో స్పెషల్ ఆఫీసర్ గా సందీప్, మాజీ సర్పంచ్ రమేష్, అశోక్, మురళి, ఉపసర్పంచ్ సావిత్ర కోటయ్య, మహిళ సంగం అధ్యక్షురాలు లోలం కవిత, వివోఏ బద్దం శ్రీలత, ప్రైమరీ హెల్త్ సెంటర్ గంగామణి, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.


## ఆర్టిఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా గంగల రవీందర్ నియామకం

భిక్కనూరు ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



మండల కేంద్రానికి చెందిన యువకుడు గంగల రవీందర్ సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ప్రజల పక్షాన అనేక అంశాలపై పోరాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతర సేవకునిగా ఉన్న గంగల రవీందర్ ను కామారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియామకం చేశారు,ఈ నియామకాన్ని సమాచార హక్కు రక్షణ చట్టం రాష్ట్ర కమిటీ ప్రతినిధి సిహెచ్ సుధాకర్ నియమించినట్లు తెలిపారు,ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమలుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## టాక్లి గ్రామంలో గ్రామసభ




పోతంగల్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2.

పోతంగల్ మండలంలోని టాక్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మగారే పద్మావతి సాయి కిరణ్ అధ్యక్షతన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అధికారి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ధనరాజ్ గ్రామసభ నిర్వహించారు. గ్రామసభ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను మగారే సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు .ముందుగా మండల ప్రత్యేక అధికారి రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల యాక్షన్ ప్లాన్ క్షేత్రస్థాయి అధికారుల సమన్వయంతో తెలంగాణ గీతాన్ని ఆలపించి గ్రామ సభను ప్రారంభించారు. తదనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏముల రేవంత్ రెడ్డి ప్రజా పాలన గ్రామసభలకు పంపించిన సందేశాన్ని చదివి వినిపించారు .గ్రామస్తులకు 6 గ్యారంటీ పథకాలను ఇందిరమ్మ ఇల్లు గృహ జ్యోతి గ్యాస్ సబ్సిడీ కళ్యాణ లక్ష్మి ప్రభుత్వ పథకాలను క్లుప్తంగా చదివి వివరించారు. గ్రామంలోని సమస్యలను అభివృద్ధి పనులపై నివేదిక తయారుచేసి సర్పంచ్ కు అందజేసి ఉన్నత అధికారుల దృష్టికి పంపియాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఏఈ ధనరాజ్ వివిధ శాఖల అధికారులు గ్రామపంచాయతీ సర్పంచ్ మగారే పద్మావతి సాయికిరణ్ ఉపసర్పంచ్ కాంబ్లె సురేఖ జ్యోతిపాల్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు జీవన్ రావు క్షేత్రస్థాయి అధికారులు అంగన్వాడీ టీచర్ అనిత డ్వాక్రా సంఘాల సిఏ ఆశా కార్యకర్త గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

భిక్కనూరు 02 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)





భిక్కనూరు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో గురువారం హనుమాన్ దేవాలయాలలో చైత్ర పౌర్ణమి రోజున హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈరోజున గంగాజలంతో ప్రత్యేక అభిషేకం ప్రత్యేకసింధూర అలంకరణ, హనుమంతుడికి సింధూరం సమర్పించడం అత్యంత పవిత్రంగా భక్తులు భావిస్తారు, హనుమాన్ చాలీసా సుందరకాండ పారాయణంతో కొనసాగింది,ఈ కార్యక్రమంలో భిక్కనూరు గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్ పాల్గొని గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం జెండాగల్లి హనుమాన్ దేవాలయ కమిటీ తరపున అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు, ఈ క్రమంలో వార్డు సభ్యులు పడిపల్లి సిద్ధారెడ్డి, సర్గు సందీప్, గజ్జె వేణు, అతిమాముల శంకర్, పబ్బ సాయినాథ్, బత్తుల చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## జోడు హనుమాన్ దేవాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు



వేములవాడ, ఏప్రిల్, 02, తెలంగాణ పత్రిక.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం జోడు హనుమాన్ దేవాలయంలో గురువారం చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రభుత్వ విప్ కు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా టీవీ ప్యానెల్ ప్రారంభం

-కలెక్టర్ చొరవతో కళాశాలలో ఆధునిక సదుపాయాలు

కామారెడ్డి ,ఏప్రిల్ 2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కామారెడ్డి లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వారు రామ్ కీ ఫౌండేషన్ పరివర్తన ప్రాజెక్టు కింద విద్యార్థుల డిజిటల్ శిక్షణను అభివృద్ధి చేయడానికి రెండు 75 సెంటీమీటర్ల టీవీలను అందజేశారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రత్యేక శ్రద్ధ వహించి, కళాశాలకు ఈ సదుపాయాలను సమకూర్చారు. ఇదేవిధంగా, కామారెడ్డి జిల్లాలోని మొత్తం 20 జూనియర్ కళాశాలలకు 40 టీవీలను పంపిణీ చేయడం జరిగింది. అలాగే ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ కృష్ణ ఆదిత్య జిల్లాలోని 20 కళాశాలలకు అదనంగా 80 టీవీ ప్యానెల్‌లను అందజేశారు. ఈ టీవీ ప్యానెల్‌లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం , డిప్యూటీ ఎమ్మార్వో , హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మేనేజర్ నరేష్ గౌడ్ , కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల డిజిటల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.




## కామారెడ్డి జిల్లా లో మొదటి రోజు విజయవంతంగా ప్రారంభమైన గ్రామసభలు

కామారెడ్డి. ఏప్రిల్ 2 ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా రామిరెడ్డి మండలం రంగం పేట గ్రామం లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఈ రోజు నుండి ప్రారంభమైన గ్రామసభ కార్యక్రమం లో జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జయజయ హే తెలంగాణ రాష్ట్ర గీతం తో గ్రామ సభ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ పథకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి గారి సందేశాన్ని సర్పంచ్ వినిపించారు. ఈ సందర్భంగా గ్రామంలో అమలవుతున్న పథకాల వివరాలు , లబ్ధిదారుల సంఖ్యను ప్రకటించారు: రైతు భరోసా పథకం కింద -- 342 మంది రైతులు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద -- 11 మంది లబ్ధిదారులు గృహ జ్యోతి పథకం కింద -- 167 మంది సన్న రకం వడ్ల కొనుగోలు బోనస్ కింద -- లబ్ధిదారులు లేరు చేయూత పథకం కింద -- 194 మంది కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ పథకం కింద -- 7 మంది రేషన్ కార్డుల కింద -- 22 మంది అలాగే, ప్రభుత్వ పథకాలకు అర్హులైన, ఇప్పటికే లబ్ధి పొందుతున్న వారి పేర్లను సభలో చదివి వినిపించారు. గ్రామాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల భాగస్వామ్యంతో సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఈ గ్రామసభ వేదికగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకున్న లబ్ధిదారులు మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక"లో భాగంగా గ్రామ స్థాయిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ గ్రామ సభలో ప్రభుత్వ సంక్షేమ పథకాల పై చర్చలు జరపడం, లబ్ధిదారుల అభిప్రాయాలను సేకరించడం, గ్రామ అభివృద్ధి అవసరాలను గుర్తించడం, గ్రామ సమస్యలను చర్చించి పరిష్కార మార్గాలను నిర్ణయించడం ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు. ఈ సమావేశంలో రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ. 500/-కి గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్), కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్ వంటి ప్రధాన సంక్షేమ పథకాల పై అవగాహన కల్పించబడుతుందని అదేవిధంగా, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ఇంటర్మీడియట్ వరకు అల్పాహార పథకం, మధ్యాహ్న భోజన పథకం, దివ్యాంగ విద్యార్థులకు మోటరైజ్డ్ వాహనాల పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, వడ్ల కొనుగోలు బోనస్, పెన్షన్లు వంటి కొత్త పథకాల పై కూడా వివరాలు అందించబడతాయని గ్రామ సభలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, రైతులు, యువత, స్వయం సహాయక సంఘాల సభ్యులు ,పథకాల లబ్ధిదారులు అందరూ భాగస్వాములు కావాలని, గ్రామ సమస్యలను గుర్తించి వాటికి ప్రాధాన్యత కేటాయించి, సంబంధిత రిజిస్టర్ లో నమోదు చేసి పరిష్కార చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరేలా చేయడం లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామ ప్రజలందరూ ఈ గ్రామ సభలో తప్పనిసరిగా పాల్గొని ప్రభుత్వ పథకాల పై పూర్తి సమాచారం తెలుసుకొని తమ అభిప్రాయాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ప్రజలను కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేక్ సాలేహా సుల్తానా, జిల్లా అధికారులు, మండలాధికారులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఊరురా జాతర లాగా సాగుతున్న వ్యాక్సినేషన్

-వీణవంక పశువైద్యాధికారి శ్రీకాంత్..

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 2 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల వ్యాప్తంగా పశు వైద్య శిబిరాలు గ్రామ గ్రామాన జాతర లాగా సాగుతున్నాయి. వ్యాక్సినేషన్ లో భాగంగా గురువారం నర్సింగాపూర్ గ్రామంలో నిర్వహించగా, పశువైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ జడల రమేష్ ప్రారంభించారు. దాదాపుగా గ్రామంలోని 500 పైగా పశువులకు వ్యాధులు ప్రబలకుండా వాక్సినేషన్ చేశారు. పశువైద్య శిబిరానికి పశుపోషకులు ఉత్సాహంగా తమ పశువులను తీసుకెళ్లారు. అనంతరం పశువైద్యాధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ.. గ్రామాలలో పాడి పశువులతో రైతుల ఇంట్ల సిరులు పండుతాయని, పశువులను సంరక్షిస్తే, ఆరోగ్యంగా ఉండి, పాల ఉత్పత్తి పెరుగుతుందని, పాడి పశువులను కంటికి రెప్పలాగా కాపాడుకోవాలని, పశువులకు ముందస్తు నివారణ చర్యలుగా వాక్సినేషన్ చేయించాలని రైతులను కోరారు. ఈ పశువైద్య శిబిరంలో వీణవంక పశువైద్యాధికారి శ్రీకాంత్, అభిలాష్, గోపాలమిత్రాలు బాబురావు, శంకర్, అజయ్, వీరారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)02 ఏప్రిల్

భూభారతి, ఇతర దరఖాస్తులను పెండింగ్ లో ఉంచవద్దని, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం గద్వాల పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంతో పాటు తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజావాణికి కూడా వివిధ భూ సమస్యలపై ప్రజలు పెద్ద ఎత్తున వినతిపత్రాలు ఇస్తున్నారని, మండల స్థాయిలోనే రెవెన్యూ అధికారులు వివిధ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఇనాం కేసులకు సంబంధించి ఎప్పటికప్పుడు హియరింగ్ చేస్తూ ఓఆర్ సి ఇవ్వాలన్నారు. అనంతరం కలెక్టర్ గద్వాల తహసిల్దార్ కార్యాలయంలోని సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. సెన్సస్ కార్యకలాపాలు, ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ వేగవంతం కావాలన్నారు. అలాగే ఆయా కార్యాలయాల్లోని పలు విభాగాలను సందర్శించి పాత ఫైల్స్ ను క్లియరెన్స్ చేయాలని 99 రోజుల కార్యక్రమంలో ఆదేశించినప్పటికీ అలాగే ఉంచడం సరికాదన్నారు. పాత ఫర్నిచర్ ను తొలగించి కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా గురువారం బాధ్యతలు చేపట్టిన కృష్ణ తో పాటు ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ పర్యటనలో ఆర్డీవో శ్రీనివాసరావు, గద్వాల తహసిల్దార్ హరికృష్ణ, ఉప తహసిల్దారు శివకుమార్, ఇతర అధికారులు, తదితరులున్నారు.



## అగ్రహారం హనుమాన్ దేవాలయంలో జిల్లా ఎస్పీ ప్రత్యేక పూజలు

వేములవాడ, ఏప్రిల్, 02, తెలంగాణ పత్రిక.

చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా అగ్రహారంలోని హనుమాన్ దేవాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే స్వామివారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ పూజారులు ఎస్పీ కి స్వాగతం పలికి ప్రత్యేక పూజల నిర్వహించారు. అనంతరం ఎస్పీ కి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాస్, పట్టణ సి.ఐ వీరప్రసాద్, ఆర్.ఐ సురేష్,ఎస్.ఐ రాజు, ఆలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.





# సింగూరు ప్రాజెక్టు నుంచి తక్షణమే 0.3 టి ఎంసిల నీరు విడుదల చేయాలి

**-బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్**

పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 02:(తెలంగాణ పత్రిక):

సింగూరు ప్రాజెక్టు నుంచి తక్షణమే ఘనపూర్ ఆయకట్టకు 0.3టిఎంసి ల నీటిని విడుదల చేయాలని బీజేపీ మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, బీజేపీ జిల్లా నాయకులు బీకొండ రాములు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆయకట్టు రైతులకు 0.3టీఎంసీ నీరు వదిలితే వేల ఎకరాల వరి పంటకు ఊపిరి పోసిన వారవుతారని, లేనిచో మండుతున్న ఎండల మూలంగా కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టిన రైతుల బతుకులు బూడిదయ్యే ప్రమాదముందని దుయ్యబట్టారు. సంవత్సర కాలమంతా నీటితో కళకళలాడే మంజీరా నది ప్రస్తుతం ఎడారిని తలపిస్తోందనీ, గత రెండు నెలలుగా సింగూరు ప్రాజెక్టు నుంచి దిగువకు నీటి విడుదల లేకపోవడంతో మంజీరా పూర్తిగా ఎండిపోయిందనీ ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో కొల్చారం, టేక్మాల్, పాపన్నపేట మండలాల పరిధిలోని మంజీర నది పరివాహక ప్రాంతాల్లో సాగుచేసిన వేలాది ఎకరాల వరి పంటలు ఎండి పోతున్నాయన్నారు. సింగూరు ప్రాజెక్టు నుంచి ఘనపూర్ ఆనకట్టకు కేవలం 0.3 టీఎంసీ నీరు విడుదల చేస్తే వేల ఎకరాల్లో సాగు చేసిన పంటలు గట్టెక్కే అవకాశం ఉందన్నారు. ఒక్క తడి నీరు అందితే కోట్ల రూపాయల పెట్టుబడులు కాపాడబడతాయని,





లేదంటే తీవ్ర నష్టం తప్పదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మార్చి 23న సింగూరు నుంచి ఘనపూర్‌కు 0.3 టీఎంసీ నీరు విడుదల చేయాలని జీవో జారీ చేసినా ఇప్పటివరకు చుక్క నీరు కూడా దిగువకు రాలేదనీ,దీంతో మంజీరా పరివాహక గ్రామాల రైతులందరి చూపు ఇప్పుడు సింగూరు వైపు చూస్తున్నారన్నారు. లక్షల రూపాయల అప్పులు చేసి సాగుచేసిన పంటలకు ఒక్క తడి నీరు అందితేనే పంట చేతికొస్తుందని రైతులు కంటతడి పెడుతున్నారనీ వెల్లడించారు. ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, నీటిపారుదల శాఖ అధికారులు మాత్రం తమకు పట్టినట్టుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సింగూరు నుంచి నీరు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు

# 76 మంది విద్యాశాఖ సిబ్బందికి షోకాజ్ నోటీసులు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)02ఏప్రిల్

జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్.ఆర్.ఎస్(ఫేస్ రికగ్నైజ్ సిస్టం) హాజరు విధానం సక్రమంగా నిర్వహించకపోవడం వలన 76 మంది విద్యాశాఖ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అమలవుతున్న ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ హాజరు నమోదుపై సమగ్రంగా పరిశీలించగా, పలుచోట్ల ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది ఎఫ్.ఆర్.ఎస్ యాప్‌లో హాజరు సక్రమంగా నమోదు చేయకపోవడం గమనించారు. ఈ నేపథ్యంలోనే కలెక్టర్ జిల్లా పరిధిలోని 61 పాఠశాలలకు చెందిన 76 మంది బోధన మరియు బోధనేతర సిబ్బందిపై చర్యలు తీసుకుంటూ వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. సంబంధిత సిబ్బంది తమ సంజాయిషీని మూడు రోజుల లోపు సమర్పించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రభుత్వం నిర్దేశించిన విధి విధానాలను కచ్చితంగా పాటించడంతో పాటు, ప్రతి రోజూ ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా హాజరును తప్పనిసరిగా సమయానికి నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి నిర్లక్ష్యం పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ తీవ్రంగా



హెచ్చరించారు. జిల్లాలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.

# ప్రభుత్వ సంక్షేమ ఫలాలు నిరుపేదల కందరికి అందేలా ప్రభుత్వం ముందుకెళ్తోంది

**-ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**

కామారెడ్డి, ఏప్రిల్ 2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నిరుపేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం చేపట్టిందని ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖల సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా కామారెడ్డి నియోజకవర్గంలోని దోమకొండ మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన గ్రామసభలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక గురించి షబ్బీర్ అలీ గారు వివరంగా ప్రజలకు తెలియజేశారు. ఈ ప్రణాళిక ద్వారా గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ఆరోగ్య సేవల మెరుగుదల, రహదారుల నిర్మాణం వంటి పలు రంగాల్లో వేగంగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. మండల అభివృద్ధిలో భాగంగా రూ.75 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు మరియు ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ పనులు పూర్తయితే దోమకొండలో మౌలిక వసతులు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. గ్రామసభలో భాగంగా గ్రామస్తులు పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేయగా, కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, కాంగ్రెస్





ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, 99 రోజుల ప్రణాళిక ద్వారా ప్రతి గ్రామంలో అభివృద్ధి ఫలితాలు కనిపిస్తాయని అన్నారు. దోమకొండ మండలాన్ని ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేసి ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. నాడు ఇచ్చిన మాట ప్రకారం, ఇందిరమ్మ రాజ్యం లక్ష్యంగా మన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే ప్రజా సంక్షేమం కోసం అడుగులు వేస్తోంది. ముఖ్యంగా మనం ప్రకటించిన “ఆరు గ్యారెంటీలను, చిత్తశుద్ధితో అమలు చేస్తూ, సామాన్యుడి ముఖంలో చిరునవ్వు చూడటమే ఈ ప్రభుత్వ ధ్యేయం. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాము. మరియు 500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తూ ఆడబిడ్డల ఆర్థిక భారాన్ని తగ్గిస్తున్నాము. ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తూ, చీకటి గదుల్లో వెలుగులు నింపుతున్నాము. సొంత ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నాము. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం ఇచ్చే బాధ్యత మన ప్రభుత్వానిది. వృద్ధులకు, వితంతువులకు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు, పెన్షన్ అందిస్తూ వారి ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నాము. రైతులకు పెట్టుబడి సాయంగా ఏటా ఎకరాకు 12,000 రైతులకు కూడా ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నాము. సంక్షేమమే కాకుండా, మౌలిక సదుపాయాల కల్పనలో మనం రాజీ పడటం లేదు. రోడ్ల విస్తరణ, విద్యా సంస్థల బలోపేతం మరియు వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నాము. ముఖ్యంగా మన ప్రాంతంలో మెడికల్ కాలేజీల అభివృద్ధి మరియు సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం. అవినీతి లేని పాలనను అందిస్తూ, ప్రతి కార్యకర్తను, ప్రతి పౌరుడిని భాగస్వాములను చేస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మధుమోహన్, గ్రామ సర్పంచ్ నరసయ్య, తిరుమల గౌడ్, పాత రాజు, అనంతరెడ్డి,నర్సింగరావు, సుతారి రమేష్, మధు ఐరేణి సందీప్,పండ్ల రాజు, కారంగుల అశోక్ రెడ్డి, దేవరాజ గౌడ్,స్వామి, శ్రీనివాస్, శంకర్ రెడ్డి, శ్రీకాంత్ , పుల్ల బోయిన రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోండి

**-తహశీల్దార్ సతీష్ కుమార్**

పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 02:(తెలంగాణ పత్రిక)

నూతన రేషన్ కార్డు కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ సతీష్ కుమార్ సూచించారు. గురువారం పాపన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో గ్రామసభ నిర్వహించారు. వివిధ శాఖాధికారులు ప్రగతి నివేదికను చదివి గ్రామ ప్రజలకు వివరించారు. గ్రామభివృద్ధికీ ప్రజలు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిఎల్ పి వో సురేష్ బాబు, వైద్యధికారిన్వర్, ఆర్అండ్ బి ఏఈ రవి, కార్యదర్శి నయీమ్, సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## పోసానిపేట గ్రామంలో ఐస్ క్రీం వాహనాలకు నో ఎంట్రీ




కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2

కథలాపూర్ మండలం పోసానిపేట గ్రామంలో గురువారం రోజు గ్రామ సభలో నిర్ణయం తీసుకున్న ప్రకారం ఐస్క్రీమ్ విక్రయించే బైకులు, ఆటోలకు నో ఎంట్రీ అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించారు. అదేవిధంగా 18 సంవత్సరాల లోపు పిల్లలకు మాదకద్రవ్యాలు సిగరెట్స్ గుట్కా మాణిక్చంద్ అలాంటివి ఏవి అమ్మకూడదని దుకాణదారులకు చెప్పారు. గ్రామంలో ఐస్క్రీమ్ విక్రయించే వాహనాలు తిరిగితే రూ.5 వేలు . మాదకద్రవ్యాలు అమ్మినవారికి .5 వేల జరిమానా తీయడం జరుగుతుందని గ్రామసభలో నిర్ణయం చేశారు . గ్రామ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల సుజాత రాజేందర్ ఉప సర్పంచ్ గడ్డం రాజేందర్ , సెక్రెటరీ సులోచన, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి : సర్పంచ్ దున్నా శ్రీనివాస్



నడిగూడెం ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక)

గ్రామ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం నందు నిర్వహించిన గ్రామసభ లో మాట్లాడుతూ. ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలని దృఢ సంకల్పంతో పనిచేస్తుందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో గ్రామాన్ని అని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామాభివృద్ధికి గ్రామస్తులందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఎస్ సూరయ్య, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు లింగయ్య, మనిషా, విజయ, సరస్వతి, శైలజ, మహేందర్ ప్రసాద్, మాధవి, నాజియా, పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్,విద్యుత్ ఏఇ,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిదులు, గ్రామ పెద్దలు,వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, వ్యవసాయ అధికారులు,రెవెన్యూ సిబ్బంది,ఆశా కార్యకర్తలు ఫీల్డ్ అసిస్టెంట్,వివోలు వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భగవద్గీత గ్రంథాలను పంపిణీ చేసిన కమప్ప మహారాజ్



పోతంగల్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2.

పోతంగల్ మండలంలోని కల్లూరు గ్రామంలో గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించి జ్ఞానమార్గంలో భక్తులు భక్తిభావం వెల్లివిరిసే ఈ విధంగా కార్యక్రమాలను చేపట్టారు. గ్రామంలో ఎంతో నిష్ఠతో నిర్వహించిన అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమం అత్యంత వైభవంగా ముగిసింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ముగిసిన అనంతరం, శ్రీ కమప్ప మహారాజ్ గ్రామ ప్రజలను ఉద్దేశించి కీలక సందేశాన్ని ఇచ్చారు. గ్రామస్తులందరూ కేవలం సంకీర్తనలకే పరిమితం కాకుండా, నిత్యం భగవద్గీతను పఠిస్తూ భక్తి మార్గంలో పయనించాలని ఆయన ఆకాంక్షించారు. జీవిత సత్యాలను గ్రహించి ధర్మబద్ధమైన జీవనాన్ని సాగించాలనే ఉద్దేశంతో, మహారాజ్ గారు స్వయంగా ఆరు భగవద్గీత గ్రంథాలను గ్రామానికి పంపించి పంపిణీ చేశారు. మహారాజ్ గారి ఈ చొరవతో కల్లూరు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన చూపిన జ్ఞాన మార్గంలో నడుస్తామని భక్తిపూర్వకంగా చాటిచెప్పారు. దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింతగా సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో సహకార సంఘం మాజీ కార్యదర్శి గోపాల్ రెడ్డి మువ్వ నాగేశ్వరరావు శ్రీనివాస్ రెడ్డి బస్వంతరావు పటేల్ రాజప్ప ఉప సర్పంచ్ దశరథ్ ఓల్లే లింగప్ప నరేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కమర్షియల్ గ్యాస్ ధరలు తగ్గించాలి - సిఐటియు



తెలంగాణ పత్రిక దమ్మపేట ఏప్రిల్ 2

దమ్మపేట :- కేంద్ర ప్రభుత్వం కమర్షియల్, ఐదు కేజీల గ్యాస్ బండలపై పెంచిన రేట్లును తగ్గించాలని రాష్ట్రంలో గ్యాస్ బ్లాక్ మార్కెట్ను అరికట్టి ప్రజలకు సకాలంలో గ్యాస్ సరఫరా చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. గురువారం పెంచిన గ్యాస్ రేట్లను తగ్గించాలని సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ 14 కేజీల గ్యాస్ బండ రేట్లు పెంచి 20 రోజులు అయినా కాకముందే ఇప్పుడు మరలా కమర్షియల్ గ్యాస్ 5 కేజీల గ్యాస్ బండలపై రేట్లు పెంచి ప్రజలపై మోడీ ప్రభుత్వం మోయలేని భారం మోపిందని అన్నారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలు విపరీతంగా పెరగడంతో చిన్న వ్యాపారులు టీ దుకాణాలు టిఫిన్ సెంటర్లు మూతపడే పరిస్థితి ఏర్పడిందని చిన్న వ్యాపారులు తీవ్రమైన నష్టాలు సరవిచూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం గ్యాస్ కొరత లేదని ప్రకటిస్తున్నప్పటికీ వాస్తవంగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.అనంతరం సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు మాట్లాడుతూ ఆటోలకు ఉపయోగించే ఎల్పిజి గ్యాస్ ధరలు పెరగడంతో ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీనివల్ల రవాణా రంగం కూడా ప్రభావితం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు కోడూరి కృష్ణ రామకృష్ణ కర్రాజులు రాము , రాంప్రసాద్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండలో 50 పడకల ఆసుపత్రి స్థలాన్ని పరిశీలించిన షబ్బీర్ అలీ



కామారెడ్డి, ఏప్రిల్ 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి నిర్మించేస్థలాన్ని గురువారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పరిశీలించారు. కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో నూతనంగా మంజూరు చేయించిన 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కేటాయించిన భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి పరిస్థితులను సమగ్రంగా పరిశీలిస్తూ, స్థానికంగా ఉన్న పలు సమస్యలను తెలుసుకున్నారు. స్థలానికి సంబంధించిన సమస్యలపై అధికారులు, స్థానిక ప్రజలతో చర్చించి, వెంటనే పరిష్కరించాల్సిన అంశాలపై సూచనలు ఇచ్చారు. ఆసుపత్రి నిర్మాణానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ ొందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, దోమకొండ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ 50 పడకల ఆసుపత్రి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.అన్ని అనుమతులు పూర్తి చేసి త్వరలోనే ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం



భిక్కనూరు ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేయడం జరిగింది, ఈ క్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇటిక్యాల భాగరెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టెంట్ హౌస్ స్వామి, సొసైటీ మాజీ అధ్యక్షులు బాలగోని రాజ గౌడ్, గ్రామ సర్పంచ్ కోడూరి సాయిగౌడ్, ఉప సర్పంచ్ పట్లూరి చైతన్య కొండల్ రెడ్డి, వార్డు సభ్యులు వడ్ల శ్రీనివాస్ చారి పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో సఫల ఆర్గానిక్ ఇండస్ట్రీస్‌ను సందర్శించిన తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థులు

కామారెడ్డి, ఏప్రిల్ 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ యూనివర్సిటీ ద సౌత్ క్యాంపస్ లోని కెమిస్ట్రీ విభాగం ,సఫల ఆర్గానిక్ ఇండస్ట్రీస్ సంయుక్తంగా నిర్వహించిన రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్రయోగశాలల ప్రత్యక్ష అనుభవం కల్పించేందుకు హైదరాబాద్ లోని సఫల ఆర్గానిక్ ఇండస్ట్రీస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ టి.ఎస్.ఆర్. లక్ష్మి, జనరల్ మేనేజర్ వి.ఎల్.ఎన్. సాగర్, ఆర్ అండ్ డి వైస్ ప్రెసిడెంట్ థామస్ విద్యార్థులకు స్వాగతం పలికారు. వారు రసాయన శాస్త్రంలో జరుగుతున్న నూతన ఆవిష్కరణలు, పరిశోధనల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. కార్యశాల రెండో రోజు లో భాగంగా జరిగిన ముగింపు కార్యక్రమం సందర్భంగా సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. సుధాకర్ గౌడ్ మరియు వర్క్‌షాప్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కే. సునీత మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి సహకారం అందించిన సఫల ఇండస్ట్రీస్ చైర్మన్ డాక్టర్ పైడి ఎల్లారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యశాలలో ప్రత్యక్ష అనుభవం ద్వారా విద్యార్థులు నూతన ఆవిష్కరణలు, పారిశ్రామిక ఔషధ రసాయన శాస్త్రంలో ప్రస్తుత విధానాల గురించి అవగాహన పొందారని తెలిపారు. సఫల ఇండస్ట్రీస్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మి మాట్లాడుతూ రానున్న రోజుల్లో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం సఫల ఇండస్ట్రీస్ నుంచి నిరంతర సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కే. నిరంజన్, డాక్టర్ శ్రీకాంత్, ఏపీఆర్ఓ డాక్టర్ సరిత, నారాయణ గుప్తా మరియు ఆర్గానిక్ కెమిస్ట్రీ విద్యార్థులు పాల్గొన్నారు.



## సాయి నైసా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి

-ప్రభుత్వం వైద్య రంగ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తుంది

నల్గొండ జిల్లా బ్యూరో//ఏప్రిల్ 2:(తెలంగాణ పత్రిక):-

నల్లగొండ బస్టాండ్ సమీపంలో అత్యాధునిక సదుపాయాలతో సాయి నైసా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మరియు సినిమా టోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించడం జరిగింది. అనంతరం మంత్రి మాట్లాడుతూ నల్లగొండ పట్టణం వైద్యరంగంలో ముందంజలో ఈ యొక్క హాస్పిటల్ నిలవాలని ఆకాంక్షించారు ఎలాంటి లాభాపేక్ష కాకుండా మానవతా దృక్పథంతో సేవలు అందించాలి పేదలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్యం అందించాలి, డబ్బు కోసం కాకుండా మనశ్శాంతి కోసం వైద్యం చేయాలి అంటూ డాక్టర్లకు సూచించారు, అత్యాధునిక సదుపాయాలతో ఆస్పత్రి



ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేయడం జరిగింది. అత్యవసర వైద్యం కొరకు 24 గంటలు హాస్పిటల్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కూడా సేవలు విస్తరించాలి. ప్రభుత్వం కూడా వైద్య రంగ అభివృద్ధికి పూర్తి మద్దతు ఇస్తుంది అని అన్నారు. అనంతరం హాస్పిటల్ యొక్క చైర్మన్ రాపూర్ దత్త గణేశం





మేనేజింగ్ డైరెక్టర్ రాపోల్ అవంత్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాపోలు అనిల్ కుమార్, డాక్టర్ రాపోల్ దివ్య, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ అబ్బగోని కవిత రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ ఫలాలు నిరుపేదల కందరికి అందేలా ప్రభుత్వం ముందుకెళ్తోంది

-ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 2, అఖండ దీపం

నిరుపేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం చేపట్టిందని ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖల సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా కామారెడ్డి నియోజకవర్గంలోని దోమకొండ మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన గ్రామసభలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక గురించి షబ్బీర్ అలీ గారు వివరంగా ప్రజలకు తెలియజేశారు. ఈ ప్రణాళిక ద్వారా గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ఆరోగ్య సేవల మెరుగుదల, రహదారుల నిర్మాణం వంటి పలు రంగాల్లో వేగంగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. మండల అభివృద్ధిలో భాగంగా రూ.75 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు మరియు ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ పనులు పూర్తయితే దోమకొండలో మౌలిక వసతులు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. గ్రామసభలో భాగంగా గ్రామస్తులు పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేయగా, కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, 99 రోజుల ప్రణాళిక ద్వారా ప్రతి గ్రామంలో అభివృద్ధి ఫలితాలు కనిపిస్తాయని అన్నారు. దోమకొండ మండలాన్ని ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేసి ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. నాడు ఇచ్చిన మాట ప్రకారం, ఇందిరమ్మ రాజ్యం లక్ష్యంగా మన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే ప్రజా సంక్షేమం కోసం అడుగులు వేస్తోంది. ముఖ్యంగా మనం ప్రకటించిన "ఆరు గ్యారెంటీలను, చిత్తశుద్ధితో అమలు చేస్తూ, సామాన్యుడి ముఖంలో చిరునవ్వు చూడటమే ఈ ప్రభుత్వ ధ్యేయం. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాము. మరియు 500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తూ ఆడబిడ్డల ఆర్థిక భారాన్ని తగ్గిస్తున్నాము. ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తూ, చీకటి గదుల్లో వెలుగులు నింపుతున్నాము. సొంత ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నాము. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం ఇచ్చే బాధ్యత మన ప్రభుత్వానిది. వృద్ధులకు, వితంతువులకు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు, పెన్షన్ అందిస్తూ వారి ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నాము. రైతులకు పెట్టుబడి సాయంగా ఏటా ఎకరాకు 12,000 రైతులకు కూడా ఆర్థిక



తోడ్పాటు అందిస్తున్నాము. సంక్షేమమే కాకుండా, మౌలిక సదుపాయాల కల్పనలో మనం రాజీ పడటం లేదు. రోడ్ల విస్తరణ, విద్యా సంస్థల బలోపేతం మరియు వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నాము. ముఖ్యంగా మన ప్రాంతంలో మెడికల్ కాలేజీల అభివృద్ధి మరియు సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం. అవినీతి లేని పాలనను అందిస్తూ, ప్రతి కార్యకర్తను, ప్రతి పౌరుడిని భాగస్వాములను చేస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మధుమోహన్, గ్రామ సర్పంచ్ నరసయ్య, తిరుమల గౌడ్, పాత రాజు, అనంతరెడ్డి,నర్సింగరావు, సుతారి రమేష్, మధు ఐరేణి సందీప్,పండ్ల రాజు, కారంగుల అశోక్ రెడ్డి, దేవరాజ గౌడ్,స్వామి, శ్రీనివాస్, శంకర్ రెడ్డి, శ్రీకాంత్ , పుల్ల బోయిన రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది

రాజేంద్రనగర్ ప్రతినిధి, ఏప్రిల్ 02,తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కూడ గ్రామంలో గురువారం నాడు గ్రామసభన నిర్వహించారు. గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడిందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల స్వంత ఇంటి కల సాకారం అవుతుందని చెప్పారు. గృహలక్ష్మి పథకం, భీమా పథకం మరియు మధ్యాహ్న భోజన పథకాల గురించి గ్రామ ప్రజలకు వివరించారు, గ్రామ ప్రజల సహకారంతో నర్కూడ గ్రామాన్ని రాష్ట్రంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మున్ని , మండలంలోని పలు శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, గ్రామ ఉప సర్పంచ్ నీరటి మహేష్, వార్డ్ సభ్యులు పర్వతం వెంకటయ్య, చౌట రాజు, కనకమామిడి విష్ణు, లింగం సంధ్య నవీన్, తొంట జంగమ్మ, పర్వతం వినోద్, గూడెపు నీరజ లక్ష్మణ్, గణేష్. అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక

**-గూడూరు మేజర్ గ్రామపంచాయతీ గ్రామసభ**
**-ముఖ్య అతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం ఏప్రిల్ 02. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)





మహబూబాబాద్ జిల్లా, గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ అధ్యక్షతన, మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో ప్రతి పౌరుడికి న్యాయం జరగాలనే ఉద్దేశంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఈ 99 రోజుల ప్రగతి ప్రణాళికను రూపొందించాలని తెలిపారు. ప్రజా పాలనలో ప్రజల భాగస్వామ్యం పెంచి, ప్రభుత్వ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం, ఉచిత బస్సు, గృహ జ్యోతి, వివిధ పథకాలపై చర్చించి, లబ్ధిదారుల నుండి అభిప్రాయాలను సేకరించారు, ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కొత్త పథకాలు అయినా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ఇంటర్మీడియట్ వరకు అల్పాహార పథకం, గ్రామానికి కావలసిన అవసరాలు, సమస్యలను తెలుసుకొని పరిష్కారం మీద చర్చించి అధికారులను పరిష్కరించాల్సిందిగా కోరారు. వార్డుల్లో ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలంతా ప్రజా ప్రభుత్వంలో భాగస్వాములై మీ సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, ప్రజా సభలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ చంటి స్వామి, తహసిల్దారు, నిమ్మ తోట నాగ భవాని, ఎంపీడీవో సత్యనారాయణ, గూడూరు గ్రామపంచాయతీ కార్యదర్శి బండి అశోక్, హౌసింగ్ ఏఈ ప్రవీణ్, వ్యవసాయ మండల అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్. మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధవ పెద్ది రమేష్ చందర్ రెడ్డి, మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్, మండల అధ్యక్షులు చిట్టే వెంకన్న, ఓర్సు రాజేందర్. మండల కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని టవర్ ఎక్కిన వ్యక్తి

**-రాజంపేటలో ఉద్రిక్తత**
**-తహసీల్దార్ ముందు కాళ్లు మొక్కిన ఘటన కలకలం**

కామారెడ్డి , ఏప్రిల్ 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లారాజంపేట మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకున్న ఘటన స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకంలో తనకు ఇల్లు కేటాయించలేదన్న ఆవేదనతో హైమద్ అనే వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించడం కలకలం రేపింది. పలుమార్లు అధికారులను సంప్రదించినప్పటికీ సరైన స్పందన రాలేదని ఆయన ఆరోపించారు. తన సమస్యను తెలియజేయడానికి పత్రికా విలేకరుల సమావేశానికి వెళ్లగా పోలీసులు అడ్డుకోవడంతో మరింత నిరాశకు గురైనట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో తీవ్ర ఆవేశానికి లోనైన హైమద్ టవర్‌పైకి ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించడం పరిస్థితిని ఉద్రిక్తంగా మార్చింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని చాకచక్యంగా వ్యవహరించి అతనిని కిందికి దించారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. కొంతసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. తరువాత కూడా తన సమస్య పరిష్కారం కాలేదని భావించిన హైమద్, ప్రధాన కార్యాలయం వద్ద తహసీల్దార్ జానకి వద్దకు వెళ్లి కాళ్లు మొక్కి తన ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ ఘటన అక్కడ ఉన్న వారిని కలచివేసింది. ప్రజల



సమస్యలు వినిపించుకునే పరిస్థితి లేకపోవడం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని స్థానికులు విమర్శించారు. గ్రామస్థులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు నిరుపేదలకే చెందాలని సంక్షేమ పథకాలు నిరుపేదల చేరే విధంగా అధికారులు చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా గ్రామ వార్డు సభలు

**-నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామా వార్డుల సభలల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్**
**-గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేద ప్రజల సంక్షేమాన్ని పక్కనపెట్టి కమిషన్ల కొరకు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది**

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 2:(తెలంగాణ పత్రిక):-





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గం వ్యాప్తంగా పట్టణంలోని పలు వార్డులలో మరియు పలు గ్రామాలలో వార్డ్ సభలు, గ్రామ సభలలోమిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డీఎస్పీ రాజశేఖర్ రాజు, ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న అనేక సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడంతో పాటు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనా రెండున్నర సంవత్సరాలలో మన మిర్యాలగూడ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేద కుటుంబాల సొంత ఇంటి కలను నెరవేర్చాము అని అన్నారు. అతి త్వరలోనే మిర్యాలగూడ పట్టణంలో కూడా 2500 ఇళ్లకు శ్రీకారం చుట్టబోతున్నాము అని అన్నారు. గత ప్రభుత్వంలో పేద ప్రజల సంక్షేమం పక్కకు పెట్టి కమిషన్ ల కోసం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది అని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలకు సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక సంక్షేమాలను పేద ప్రజలకు అందించి వారి అందరి ఆశీస్సులతో మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో, నిన్న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి నిరాజనాలు పలికి అధిక స్థానాల్లో ఆశీర్వధించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, సర్పంచులు, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి కలెక్టరేట్లో పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



కామారెడ్డి, ఏప్రిల్ 02,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి కామారెడ్డికలెక్టరేట్ లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "సర్దార్ సర్వాయి పాపన్న పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అని ఆయన ధైర్యసాహసాలు, సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయం" అని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం అహర్నిశలు కృషి చేసిన మహానేత అని పేర్కొన్నారు. ఆయన జీవితం, సేవలు నేటి తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమొహన్ జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని పాపన్న సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్ , సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్ , గౌడ కుల సంఘ నాయకులు రాజా గౌడ్, వెంకట్ గౌడ్, స్వామి, శాంతయ్య, అశ్వక్, నరేష్, జీవన్, స్వప్న, సునీత, బీసీ సంఘం నాయకులు నాగరాజు, ఇతర గౌడ సంఘ నాయకులు, జిల్లా అధికారులు , పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో హనుమజ్జయంతి"

**-ఊరూరా ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు**
**-వైభవంగా శోభాయాత్ర**

కామారెడ్డి , ఏప్రిల్02,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా లోని అన్ని మండల కేంద్రాలతో పాటు గ్రామాలలో జిల్లా కేంద్రంలో హనుమాన్ ఆలయాలలో హనుమాన్ జయంతి ఉత్సవాలను గురువారం రంగ రంగ వైభవంగా నిర్వహించార. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలు గ్రామాలలోనూ అత్యంత వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలను నిర్వహించుకున్నారు భక్తులు సాయంత్రం వేళ హనుమంతుని విగ్రహాన్ని ఉంచిన ప్రత్యేక వాహనంపై గ్రామాలలో ర్యాలీగా ఊరేగించారు దోమకొండమండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ఉదయం నుంచి భక్తులతో ఆలయం కీటకిటలాడింది. ఆలయం ఆవరణలో భక్తులకు ఉచిత అన్నదానం చేశారు. జయంతి పురస్కరించుకొని హనుమాన్ విగ్రహానికి పంచామృత అభిషేకాలు హోమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ఉదయం నుంచి భక్తులతో ఆలయం కీటకిటలాడింది. జయంతి పురస్కరించుకొని హనుమాన్ విగ్రహానికి పంచామృత అభిషేకాలు హోమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా 40వ వార్డులో వార్డు సభ



జగిత్యాల, ఏప్రిల్ 2, (తెలంగాణ పత్రిక ):

"ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం 40వ వార్డులో నిర్వహించిన వార్డు సభ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు.దఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వార్డు సభలు ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. వార్డు స్థాయిలో ఉన్న సమస్యలను నేరుగా గుర్తించి పరిష్కరించేందుకు ఇవి సమర్థవంతమైన వేదికలుగా ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, పింఛన్లు, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సన్న బియ్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో భాగంగా వార్డు స్థాయి సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## దోమకొండ ఆస్పత్రిని సందర్శించిన షబ్బీర్ అలీ



కామారెడ్డి , ఏప్రిల్ 02,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని పర్యవేక్షించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగులను పరామర్శించి వసతులను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆసుపత్రిలో డాక్టర్ల కొరత ఉన్నందున ఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడి ముగ్గురు డాక్టర్లను త్వరలో ఆస్పత్రి నియమిస్తామని తెలిపారు.

# ధైర్య సాహసాలకు ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)02ఏప్రిల్

ఆత్మ గౌరవానికి, ధైర్య సాహసాలకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలుస్తారని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతిని పురస్కరించుకొని ఐడిఓసి వద్ద జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి అదనపు కలెక్టర్ తో పాటు ఇతర అధికారులు, గౌడ సంఘం నేతలు పూలమాలలు వేసి, పూజలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గోల్కొండ కుతుబ్షాహీ పాలకుల ఏలుబడిలో ప్రజలకు రకరకాల పన్నులు విధించడంతో ఇబ్బంది పడేవారని, వీరి ఇతర ఆగడాలను ఎదిరించడానికి పాపన్న గౌడ్ విప్లవకారుడిగా మారారన్నారు. యుద్ధ విద్యలు నేర్చుకొని ప్రత్యేకంగా సైన్యాన్ని సమకూర్చుకొని పలు కోటలను తన వశం చేసుకున్నారన్నారు. సామాన్య వ్యక్తిగా జీవితాన్ని ఆరంభించి రాజ్యాలను స్థాపించి పరిపాలన సాగించడం మనకెంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రాములు, గౌడ సంఘం నేతలు అచ్చన్న గౌడ్, రామన్ గౌడ్, హరిప్రసాద్ గౌడ్, నందకిషోర్ గౌడ్, రాజశేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నాం

-అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందేలా కృషి.
-సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ.
-భారీగాహాజరైన ప్రజలు,మహిళలు.

రంగారెడ్డి, ఏప్రిల్ 02(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తాము కృతనిశ్చయంతో ఉన్నామని సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని పోమాల్ పల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభ కార్యక్రమం నిర్వహించారు.సర్పంచ్అధ్యక్షతనజరిగిన ఈ సభకు ఉప సర్పంచ్ భూపాల్ రెడ్డి, వార్డు సభ్యులు, పంచాయతీకార్యదర్శి ధనుంజయ్ హాజరయ్యారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ,,,ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం మా ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించడంతో పాటు వారి సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం కలుగుతోందన్నారు. పేద, బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం మా వంతు బాధ్యత అన్నారు.అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందిస్తూ, కుటుంబం లోని ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యాన్ని అందిస్తున్నామని తెలిపారు.విద్యా రంగంలో భాగంగా నాణ్యమైన విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. పెన్షన్లు అందని అర్హులైన వారికి కూడా త్వరలో మంజూరు చేయనున్నట్లు తెలిపారు.పేదలకు




సొంతింటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలను అమలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ భూపాల్ రెడ్డి, వార్డు సభ్యులు అనుమగల్ల రాములమ్మ, దాసరి యాదమ్మ, నిదురం వరలక్ష్మి, మంగళగిరి రాఘవేందర్, నిదురం జంగయ్య యాదవ్, అనుమ గల్ల రమేష్, అంగన్వాడీ టీచర్, ఆశా కార్యకర్త, మహిళలు, ప్రజలు హాజరయ్యారు..

## ప్రజా పాలన - ప్రణాళికలో భాగంగా గ్రామ సభలు

-ప్రజలకు ప్రభుత్వ పథకాల పై అవగాహన


తెలంగాణ పత్రిక జహీరాబాద్(ప్రతినిధి)ఏప్రిల్ 02,




మొగుడంపల్లి మండలంలోని ఇప్పేపల్లి గ్రామంలో గురువారం నాడు గ్రామసభను నిర్వహించడం జరిగింది. ఈ సభలో గ్రామ సర్పంచ్ మామిడిగి కవిత మరియు వార్డు మెంబర్లు కార్యదర్శి నరేష్ గారు, ఐసిడిఎస్ సూపెర్వైసర్, గ్రామ జీపీఓ గారు, అంగన్ వాడి టీచర్, ఆశవర్కర్, మరియు గ్రామ పెద్దలు, యువకులు ఈ గ్రామసభలో పాల్గొనడం జరిగింది. అనంతరం ఐసిడిఎస్ (సూపర్ వైసర్ )మాట్లాడుతూ కీలక ప్రజాస్వామ్య గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక,సమస్యల పరిష్కారం కోసం ప్రతి గ్రామంలోనూ ప్రజా పాలన – ప్రజా ప్రణాళిక కింద ఈ సభలు ప్రభుత్వం నిర్వహించడం,అందులో భాగంగా రైతు భరోసా,200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, విద్యార్థులకు పౌష్టిక ఆహారం, బీమా వంటి పథకాలపై అవగాహన, లబ్ధిదారుల ఎంపిక అర్హులైన వారికి సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందించడం మరియు గ్రామ అవసరాలను గుర్తించి,వాటి పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడం, గ్రామానికివచ్చిన నిధులు, వాటి ఖర్చులపై ప్రజలకు వివరించడం, మరియు గ్రామంలోని రోడ్లు కాలువలు,నర్సరీ చెట్లను పెంచడం వాటిని పూర్తి స్థాయిలో నాటడం లాంటి ప్రధాన అంశాల పైనా ఆయన మాట్లాడి ప్రజలకూ తెలపడం జరిగింది.

## తెలంగాణ పత్రిక కథనానికి స్పందించిన అధికారులు

-ధన్యవాదాలు తెలిపిన వార్డు సభ్యురాలు నవ్య..



వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 2( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఇన్చార్జి పాలతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వార్డు సభ్యురాలు కర్నకంటి నవ్య - భాస్కర్ రెడ్డి. అధికారుల్లారా.. మా గ్రామానికి పర్మినెంట్ కార్యదర్శి నియమించండి అనే శీర్షిక జనవరి 14న తెలంగాణ పత్రిక దినపత్రికలో ప్రచురితం కాక, అధికారులు కొంత ఆలస్యమైనా స్పందించి పర్మినెంట్ గ్రామ కార్యదర్శి ని నియమించారు. నూతనంగా విచ్చేసిన కార్యదర్శి కి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.నూతన గ్రామ కార్యదర్శి నియామకం పట్ల వార్డు సభ్యురాలు నవ్య- భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ. పర్మినెంట్ గ్రామ కార్యదర్శి నియమించిన ప్రభుత్వ అధికారులకు, ప్రచురితం చేసిన తెలంగాణ పత్రిక జర్నలిస్టుకు మా గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో పర్మినెంట్ గ్రామ కార్యదర్శి ఉంటేనే గ్రామంలోని అభివృద్ధి పనులు వేగంగా జరుగుతాయని, అలాగే ఇంతకుముందు ఇన్చార్జి గా సేవలందించిన గ్రామ కార్యదర్శి రాజు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ ఎర్నాకుల రామచంద్రస్వామి దేవాలయంలో

# హనుమాన్ జయంతి వైభవం

జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 2, (తెలంగాణ పత్రిక )



మల్యాల మండలం రాజారం గ్రామంలోని శ్రీ ఎర్నాకుల రామచంద్రస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఆలయాన్ని పూలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించగా, దేవాలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం విగ్రహానికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి, హనుమాన్ చాలీసా పారాయణం మరియు ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. కార్యక్రమాల్లో మహిళలు, యువకులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు భజనలు నిర్వహిస్తూ భక్తిరసంలో మునిగిపోయారు. కార్యక్రమాల అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ వేడుకలను దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు సమన్వయం చేశారు.

# ఇబ్రహీంపూర్ గ్రామంలో 99 ప్రణాళిక గ్రామసభ నిర్వహించడం జరిగింది

చేగుంట ఏప్రిల్ 2 (తెలంగాణ పత్రిక)

మెదక్ జిల్లా చెగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో గ్రామ సర్పంచి కోమల జ్యోతి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ గ్రామీణ పథకాల ప్రాముఖ్యత లబ్ధిదారుల పేర్లు గ్రామ సభలో తెలుపుట గురించి గ్రామసభ పాలకవర్గ సభ్యులు ఉపసర్పంచి చౌదరి శ్రీనివాస్ వార్డు సభ్యులు. మఠం నాగరాజ్.నీల నర్సింలు. చాకలి శ్యామల నవీన్. నీల మణెమ్మ బిక్షపతి.కుమ్మరి రమ్య రాజు.గుండమైన నవీన్. వడ్ల రాజు. నెల్లూరి లక్ష్మీ కనకయ్య. ఎగ్గడి నవీన్ మరియు. గ్రామ.కార్యదర్శి చంద్రశేఖర్. సీసీ రామస్వామి.సిఏలు నవీన్ ప్రభాకర్. వివో లు నవనీత రేణుక మరియు మహిళా సంఘాలు యువజన సంఘాలు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు ఉపాధి హామీ కూలీలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇంద్రమ్మ లబ్ధిదారులు సామాజిక పెన్షన్ దారులు రైతు భరోసా మరియు రైతు బీమా లబ్ధిదారులు వివిధ పథకాల లబ్ధిదారులు గ్రామస్థాయి అధికారులు అంగన్వాడి టీచర్లు కొమశీడ్ల మంజుల. చౌదరి బుజ్జమ్మ.పాఠశాల ప్రధానోపాధ్యాయులు. వి లతంబర్రావు. ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్. గ్రామ. రెవెన్యూ జిపిఓ సైదయ్య. వ్యవసాయ అధికారి గౌతమి. ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మి. ఆరోగ్యశాఖ అధికారులు.ఎం ఎల్ ఏ హెచ్ పి ప్రసన్న.ఆశా వర్కర్లు స్వప్న రాజవ్వ.అమ్మ ఆదర్శ చైర్మన్లు అటవీశాఖ అధికారులు ఈజీఎస్ అధికారులు గ్రామ నీటి సరఫరా శాఖ విద్యుత్ శాఖ అధికారులు గ్రామ రేషన్ డీలర్లు ఉద్యానవన అధికారులు మిషన్ భగీరథ అధికారులు మరియు వివిధ అధికారులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది









# అగ్ర రాజ్యానికి ఆయుధమే ఆహారం - యుద్ధమే పెట్టుబడి"

కొత్తగూడెం ఆర్ సి 02 ఏప్రిల్ (తెలంగాణ పత్రిక)

ప్రపంచ పటంలో తనను తాను 'ప్రజాస్వామ్య రక్షకురాలు'గా, 'శాంతి కాపలాదారు'గా చిత్రించుకునే అమెరికా అసలు రంగు యుద్ధం. అమెరికాకు ఆయుధమే ఆహారం, యుద్ధమే పెట్టుబడి. ఆ దేశపు ఆర్థిక వ్యవస్థ చమురుతో కాదు, ఇతర దేశాల్లో చిందే రక్తంపై, ఆయుధాల అమ్మకాలపై ఆధారపడి నడుస్తోంది. శాంతి మంత్రం పైకి జపిస్తూనే, లోపల యుద్ధ తంత్రాన్ని నడిపే అమెరికా వైఖరి మానవజాతికే ఒక కళంకం. "అమెరికా ఆయుధాలు తింటోంది" అనేది నేడు ఒక చేదు నిజం. అంటే.. అది కేవలం లోహపు ముక్కలను మింగడం కాదు; కోట్లాది మంది అమాయకుల కలలను, పసిపిల్లల భవిష్యత్తును, స్వతంత్ర దేశాల సార్వభౌమత్వాన్ని పచ్చిగా నమిలి మింగుతోందని అర్థం. అమెరికాకు శాంతి అంటే ఒక నినాదం మాత్రమే, కానీ యుద్ధం అంటే ఒక భారీ లాభదాయకమైన వ్యాపారం. ప్రపంచ దేశాల మధ్య చిచ్చు పెట్టడం, ఆ మంటల్లో తన ఆయుధాల ఫ్యాక్టరీలను వేడి చేసుకోవడం ఆ దేశానికి వెన్నతో పెట్టిన విద్య. ఒక దేశంపై బాంబులు కురిపించాలన్నా, మరో దేశపు సార్వభౌమత్వాన్ని కాలరాయాలన్నా అమెరికాకు కావాల్సింది 'ప్రజాస్వామ్య రక్షణ' అనే ఒక అబద్ధపు సాకు. ఆ దేశపు క్షిపణులపై రాసి ఉండేది శాంతి సందేశం కాదు, రాబోయే వినాశనం తాలూకు ధర. ప్రపంచంలో ఎక్కడ యుద్ధం జరిగినా, అది అమెరికా స్టాక్ మార్కెట్‌కు పండగే. శ్మశానాల మీద సౌధాలు నిర్మించుకునే వికృత ఆర్థిక వ్యవస్థ అమెరికాది. డాలర్ విలువ పెరగాలంటే మరో దేశం రణరంగం కావాల్సిందే. మధ్య ప్రాచ్యం నుంచి ఐరోపా వరకు అమెరికా వేసిన ప్రతి అడుగు వెనుక చమురు వేట, ఆయుధాల అమ్మకం తప్ప మానవత్వం ఎక్కడా కనిపించదు. మందుగుండు సామాగ్రిని అమ్మడం కోసం శత్రువులను సృష్టించడం, ఆపై మధ్యవర్తిగా నటిస్తూ ఇరుపక్షాల రక్తాన్ని పీల్చడం - ఇదే వాషింగ్టన్ అనుసరిస్తున్న అసలైన 'వ్యూహాత్మక భాగస్వామ్యం'. అమెరికా యొక్క "మిలటరీ - ఇండస్ట్రియల్ కాంప్లెక్స్" ఆ దేశపు యుద్ధోన్మాద నగ్న సత్యాన్ని ఆవిష్కరిస్తోంది. అమెరికాలో తుపాకీ గొట్టాలు ఆగితే, ఆ దేశపు వంటింట్లో పొయ్యి వెలగదు. యుద్ధం ఆగిపోతే ఆ దేశపు ఫ్యాక్టరీలు మూతపడతాయి, లక్షలాది మంది వీధిన పడతారు. అందుకే, తన ఆర్థిక వ్యవస్థను కాపాడుకోవడం కోసం ప్రపంచవ్యాప్తంగా స్మశానాలను నిర్మిస్తోంది. ఇరాక్ దగ్గర అణ్వాయుధాలు లేవని తెలిసినా, లక్షలాది మంది ప్రాణాలను బలి తీసుకున్న అమెరికాది 'ప్రజాస్వామ్య రక్షణ' కాదు, అది ఒక 'వ్యవస్థీకృత నేరం' . తుపాకులతో చంపడం ఒక పద్ధతి అయితే, 'ఆర్థిక ఆంక్షల' పేరుతో దేశాలను ఆకలితో అలమటించేలా చేయడం అమెరికా అనుసరించే ఆధునిక ఉగ్రవాదం. వెనిజులా నుండి ఇరాన్ వరకు ఆ దేశం సృష్టించిన ప్రతి సంక్షోభం వెనుక తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవాలనే అహంకారమే కనిపిస్తుంది. అమెరికా ఆర్థిక వ్యవస్థకు యుద్ధం అనేది ఒక 'లైఫ్ సపోర్ట్' లాంటిది; అది ఆగిపోతే ఆ దేశపు జిడిపి వెంటిలేటర్ మీదకు వెళ్తుంది. లాక్ హీడ్ మార్టిన్, బోయింగ్, రేథియాన్ వంటి సంస్థల షేర్లు పెరగాలంటే, మరో దేశంలో పసిపిల్లల హాహాకారాలు వినిపించాలి. శత్రువు లేకపోతే అమెరికా మనుగడ లేదు. అందుకే ఒకవేళ ప్రపంచంలో శత్రువు లేకపోతే, తన ఆయుధాలు అమ్ముకోవడం కోసం ఒక కొత్త శత్రువును తానే సృష్టించి, అతడిని ప్రపంచానికి విలన్‌గా పరిచయం చేస్తుంది. అమెరికా నేరుగా యుద్ధ రంగంలోకి దిగదు, కానీ యుద్ధం ఆగిపోనివ్వదు. దీనినే ఆ దేశం 'ప్రాక్సీ వార్' అని పిలుచుకుంటుంది. రష్యాను దెబ్బకొట్టడానికి ఉక్రెయిన్‌ను ఒక పావుగా వాడుకుంటూ, వేల కోట్ల విలువైన ఆయుధాలను సరఫరా చేస్తోంది. దీనివల్ల ఉక్రెయిన్ నాశనమవుతున్నా, అమెరికా ఆయుధ కంపెనీల లాభాలు మాత్రం ఆకాశాన్ని తాకుతున్నాయి. అమెరికా తన యుద్ధోన్మాదంతో ప్రపంచ దేశాలపై రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక, సాయుధ, సాంకేతిక అణిచివేతలకు పాల్పడుతుంది. సుమారు ₹800 బిలియన్లకు పైగా రక్షణ బడ్జెట్‌తో అమెరికా ప్రపంచంలోనే అతిపెద్ద సైనిక శక్తిగా ఉంది. ఇది మిగతా టాప్ 10 దేశాల బడ్జెట్ కంటే ఎక్కువ. ప్రపంచ ఆయుధ ఎగుమతుల్లో సుమారు 40% వాటా అమెరికాదే. అభివృద్ధి చెందుతున్న దేశాలు సొంతంగా రక్షణ రంగంలో ఎదగకుండా ఆంక్షలు విధిస్తూ, ప్రపంచ దేశాలన్నీ సాంకేతికత కోసం తనపైనే ఆధారపడేలా చేసుకుంటుంది. ఒకసారి అమెరికా ఆయుధాన్ని కొంటే, ఆ దేశం ఇక దశాబ్దాల పాటు అమెరికాకు బానిసగా ఉండాల్సిందే. ఇది రక్షణ ఒప్పందం కాదు, ఒక దేశంపై రుద్దే 'డిజిటల్ మరియు మిలిటరీ బానిసత్వం'. ప్రపంచ శాంతిని కాపాడాల్సిన ఐక్యరాజ్యసమితి , నేడు అమెరికా చేతిలో ఒక కీలుబొమ్మగా మారిపోయింది. తన ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ తీర్మానాన్ని అయినా అమెరికా తన 'వీటో' అధికారంతో తొక్కిపెడుతుంది. అణ్వాయుధ రాజకీయంలో అమెరికాది అందె వేసిన చెయ్యి. ఇతర దేశాలు



అణ్వాయుధాలు తయారు చేస్తే 'ప్రపంచ వినాశనం' అని అరిచే అమెరికా, తన వద్ద మాత్రం భూగోళాన్ని వందల సార్లు బూడిద చేయగల మారణాయుధాలను పోగుచేసుకుంటోంది. బాంబులతో చంపలేని దేశాలను ఆకలితో చంపడం అమెరికాకు వెన్నతో పెట్టిన విద్య. ఐక్యరాజ్యసమితి వేదికపై శాంతి ఉపన్యాసాలు ఇస్తూనే, తెర వెనుక బేరసారాలు ఆడే ద్వంద్వ నీతి అమెరికాది. ఆ దేశం ఇచ్చే 'మానవతా సహాయం' కంటే, అది కురిపించే 'క్లస్టర్ బాంబుల' సంఖ్యే ఎక్కువ. అమెరికా బాంబులు కురిపిస్తే అది 'ఉగ్రవాద నిర్మూలన', వేరే దేశం ఆత్మరక్షణ చేసుకుంటే అది 'ప్రపంచ ముప్పు'. ఇరాక్ నుంచి లిబియా వరకు అమెరికా చేసిన దాడులు మానవ హక్కుల కోసం కాదు, కేవలం పెట్రో-డాలర్ ఆధిపత్యం కోసం. వినాశకరమైన ఆయుధాల కుప్పలపై కూర్చుని 'విశ్వశాంతి' గురించి ప్రసంగాలు దంచడం అంటే, నరరూప రాక్షసుడు అహింస గురించి మాట్లాడినట్లే ఉంటుంది. "తుపాకీ గొట్టం ద్వారా వచ్చే శాంతి శ్మశాన శాంతి మాత్రమే. అది ఎప్పటికీ శాశ్వతం కాదు." దీన్ని అగ్రరాజ్యాలైన అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, రష్యా, చైనాతో పాటు ప్రపంచ దేశాలన్నీ గుర్తుంచుకోవాలి. శాంతి అనేది బాంబుల మోత ఆగినప్పుడు వచ్చే నిశ్శబ్దం కాదు.. అది ప్రతి మనిషి భయం లేకుండా బతికే స్వేచ్ఛ. అధికారం కంటే మానవత్వం, ఆయుధాల కంటే సహజీవనం గొప్పవని ప్రపంచ దేశాలు గుర్తించి, అమెరికా సృష్టిస్తున్న ఆయుధ విషవలయం నుండి, 'సాంకేతిక బానిసత్వం' నుండి బయటపడినప్పుడే భూమిపై నిజమైన శాంతి వెల్లివిరుస్తుంది. ఆయుధాలు లేని ప్రపంచమే రేపటి తరానికి మనం ఇచ్చే అతిపెద్ద ఆస్తి! సేకరణఏ మల్లెల ఉషారాణి అడ్వకేట్ భద్రాద్రి కొత్తగూడెం